# పిల్లలకేదైనా అనర్థం జరిగినట్లయితే ఉపేక్షించేది లేదు

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

మధ్యాహ్న భోజన వర్కర్లకు అవగాహన సదస్సు



చుంచుపల్లి,సూర్య(మేజర్ న్యూస్)- జిల్లాలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన వర్కర్లకు కొత్తగూడెం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖ అధికారి యం. వెంకటేశ్వరాచారి అధ్యక్షతన శనివారం ఆనందఖనిలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. 2లో

సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం 1, డిసెంబర్ 2024 8 పేజీలు

# "డబుల్" మాయ



- ఇళ్ళ పంపిణీలో అవకతవకలు
- పందేరంలో ప్రధాన పాత్రధారులెవరు..?
- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన కుంభకోణం
- అక్రమాలకు అండగా ఉన్న అధికారి..?
- పంపకాలపై వెల్లువెత్తుతున్న విమర్శలు
- అబ్బే మాకేమీ తెలియదంటున్న ప్రస్తుత అధికారులు



చర్ల, సూర్య (మేజర్ న్యూస్)- పేదవాడి సొంతఇంటి కల సాకారం చేసేందుకు గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండు పడక గదుల ఇండ్ల పంపిణీ వ్యవహారం చర్ల మండలంలో అవినీతి కంపుకొడుతూ అభాసు పాలయ్యింది. ప్రభుత్వం పంపిణీ చేసేంతవరకూ ఆగకుండా కొందరు దళారులు తమ పలుకుబడిని ఉపయోగించి అనర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను కట్టబెట్టారు. గ్రామ పంచాయతీల విభజన చేయకముందు చర్ల మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని లక్ష్మీ కాలనీలో ముందుగా 40 ఇళ్ళు నిర్మించి గ్రామసభ నిర్వహించి అర్హులైన పేదవారి వద్ద దరఖాస్తులు స్వీకరించి లాటరీ పద్ధతిలో ఇండ్లను పంపిణీ చేశారు. తరువాత 25 ఇళ్ళను నిర్మించగా వాటిని పంపిణీ చేసేందుకు ఇప్పటివరకూ ఎలాంటి గ్రామసభ నిర్వహించలేదు. ఇదే అదనుగా భావించిన కొందరు దళారులు చక్రం తిప్పారు.మేజర్ గ్రామ పంచాయతీకి చెందని వారికి అనర్హులకి 25 ఇళ్ళను తమ తాతగారి ఆస్తిలా పంచేసారు. ఈ వ్యవహారంలో గతంతో చర్లలో పనిచేసే అవినీతి నిరోధక శాఖకు అడ్డంగా దొరికిపోయిన ఒక రెవెన్యూ అధికారి హస్తం కూడా ఉన్నట్లు తెలుస్తోంది. 2లో



# కల్వర్టులకు మోక్షమెన్నడో..

పొంచిఉన్న ప్రమాదం

కల్వర్టులను పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు

వైరా టౌన్(సూర్య న్యూస్) : వైరా మధిర ప్రధాన రహదారిపై సోమవరం సమాధుల దగ్గర ఉన్న ఈ కల్వర్టు తారు రోడ్డుకు సమాంతరంగా మారింది. ఇక్కడ ఎదురెదురుగా వాహనాలు వస్తే కల్వర్టును గుర్తించకుండా హఠాత్తుగా పక్కకు వెళ్లి రెండు వాహనాలు అటు ఇటు కింద పడాల్సిందే..? గత కొన్ని నెలలుగా ఈ పరిస్థితి ఉంది. తాటిపూడి గ్రామ శివారు నుంచి వైరా మధిర ప్రధాన రహదారి పై మొత్తం మూడు కల్వర్టులు ఉన్నాయి. అవి కూడా ఇదే పరిస్థితిలో ఉన్నాయి. అదే గ్రామంలో గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర కల్వర్టు ఉంది. అక్కడ కల్వర్టు ఉన్నట్లు కనీసం రక్షణ గోడలు కనిపించడం లేదు. 2లో..

## ఇల్లందు హజరత్ నాగుల్ మీరా మౌలా చాన్ దర్గాలో

# ఘనంగా చాదర్, సందల్ కార్యక్రమం





ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) : ఇల్లెందుకు సమీపంలోని సత్యనారాయణపురం గ్రామ అడవిలో కొలువై ఉన్న హజ్రత్ నాగుల్ మీద మౌలా చాన్ దర్గాలో శనివారం సాయంత్రం చాదర్,చందల్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 2వ పేజీలో...

## 4వ విడతలో 356 మంది

# రైతులకు రుణమాఫీ



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ : పెనుబల్లి మండలంలో 356 మంది రైతులకు రూ.3.579 కోట్లు నాలుగో విడత రుణమాఫీ అయిందని పెనుబల్లి మండల వ్యవసాయ అధికారి ఏవీఎస్ ప్రసాద్ రాజు తెలిపారు. శనివారం రైతు పండుగ కార్యక్రమాన్ని మహబూబ్నగర్ జిల్లాలోని అమిస్తాపూర్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ప్రారంభించారు. 2వ పేజీలో...



# ప్రభుత్వ ఆసుపత్రిలో నిరంతర వైద్య సేవలు...

చింతకాని ప్రాథమిక వైద్యశాలను సందర్శించిన జిల్లా వైద్యాధికారి కళావతి బాయ్....

చింతకాని సూర్య మేజర్ న్యూస్: చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి కళావతి భాయ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రికి వచ్చిన రోగులతో ఆమె కలిసి మాట్లాడారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మందుల నిల్వలను, రికార్డులను తనిఖీ చేశారు. 2వ పేజీలో...

# చేతి పంపులు, వాటర్ ట్యాంకుకు మరమ్మత్తులు



సూర్య

గొంతు ఎండుతోంది సారూ..

సూర్య కథనానికి స్పందన

చర్ల, సూర్య (మేజర్ న్యూస్): చర్ల మండల పరిధిలోని క్రాంతిపురం గ్రామంలో ఆదివాసీలు తాగునీటికై పడుతున్న గోస గురించి సూర్య దినపత్రికలో వచ్చిన "గొంతు ఎండుతోంది సారూ" అనే కథనానికి అధికారులు స్పందించారు. 2లో



## పిల్లలకేదైనా అనర్ధం జరిగినట్లయితే ఉపేక్షించేది లేదు

మొదటి పేజీ తరువాయి



మధ్యాహ్న భోజనం వంట చేసే గ్రూప్ సభ్యులు తప్పనిసరిగా సుచి, శుభ్రత, పరిశుభ్రత పాటించాలని తెలియజేశారు. పరిశుభ్రమైన వాతావరణంలో పాఠశాల ఆవరణలో మాత్రమే భోజనం వండాలని సూచించారు. పాఠశాలకు వచ్చిన బియ్యం ముందుగానే శుభ్రపరుచుకుని ఒక మంచి శుభ్రమైన డబ్బాలో పోసుకొని శుభ్రమైన నీటితో మాత్రమే వంట చేయాలని ఎటువంటి ఇబ్బందులు కలిగిన వెంటనే పై అధికారులకు తెలియజేయాలన్నారు. వంటకు ఉపయోగించే కూరగాయలు సాధారణంగా మునగాకు, కరివేపాకు, చింతాకు స్వయంగా పండించినదైతే చాలా మేలని పిల్లలకు బలాన్ని చేకూరుస్తాయని తెలిపారు. పిల్లలకేదైనా అనర్ధం జరిగినట్లయితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఆరోగ్యం బాగోలేని విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించి వారికి భోజనం అందించాల్సిన అవసరం ఉంటేనే అందించాలని లేనియెడల ఉపాధ్యాయులకు విషయం తెలియపరిచి ఇంటికి పంపించేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఎం .వెంకటేశ్వర చారి,జిల్లా విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎన్.సతీష్ కుమార్, ఎఫ్ఏఓ శ్రీనివాస్ కొత్తగూడెం మండల విద్యాధికారి యం. ప్రభుదయాళ్ చుంచుపల్లి మండల విద్యాధికారి బి.బాలాజీ, లక్ష్మీదేవిపల్లి పి.కృష్ణయ్య, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కల్వర్టులకు మోక్షమెన్నడో..

మొదటి పేజీ తరువాయి

గొల్లపూడి పాలడుగు గ్రామాల మధ్య కల్వర్టులు ఉన్నాయన్న సంగతి తెలియడం లేదు. ఎప్పుడుఏ ప్రమాదం జరుగుతుందోనని వాహన చోదకులు బీతిల్లుతున్నారు. వీటి మూలంగా రోడ్డు ప్రమాదాలు పొంచి ఉన్నాయి. తారు రోడ్లు వేసినప్పుడు, మరమ్మత్తులు చేసేటప్పుడుకల్వర్టుల గురించి పట్టించుకోవడం లేదు. ఆనవాళ్లు లేకుండా పోయిన చోట కనీసం హెచ్చరిక బోర్డులు కూడా పెట్టలేకపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు వైరా మధిర ప్రధాన రహదారిపై రోడ్డుకు సమాంతరంగా ఉన్న కల్వర్టులపై దృష్టి పెట్టి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా కల్వర్టులను వాహన చోదకులకు కనిపించే విధంగా ఎత్తుగా నిర్మించాలని కోరుతున్నారు.

## 4వ విడతలో 356 మంది రైతులకు రుణమాఫీ

మొదటి పేజీ తరువాయి



ముఖ్యమంత్రి ప్రారంభించిన రైతు పండుగ కార్యక్రమాన్ని పెనుబల్లి మండల రైతులు పెనుబల్లి రైతు వేదికలో దూరదర్శిని ద్వారా ప్రత్యక్ష ప్రసారాన్ని, ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాచబోయిన కోటేశ్వరరావు, చీకటి రామారావు, పంది వెంకటేశ్వర రావు, బాలోతు రాధాకృష్ణ, అలుగోజు చిన్నస్వామి, కాకా వెంకటేశ్వర్లు, పాకలపాటి సతీష్, యడ్ల నరసింహ రావు, మామిళ్ళ సత్యనారాయణ, కుక్కా తిరుపతిరావు, మండల రైతు సోదరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెనుబల్లి మండల రైతాంగం హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో నిరంతర వైద్య సేవలు

మొదటి పేజీ తరువాయి





ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలను గూర్చి రోగులను అడిగి తెలుసుకున్నారు. రక్త పరీక్షల కేంద్రంలో పరీక్షలు జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. సిబ్బంది ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని అన్నారు. డిసెంబర్ 02 నుండి 15 వరకు లెప్రసి సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. డిసెంబర్ 1వ తారీఖున ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హెల్త్ మిషన్ జిల్లా ప్రోగ్రాం అధికారి దుర్గ, మండల వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## "డబుల్ మాయ"

మొదటి పేజీ తరువాయి



ముందుగా పంపిణీ చేసిన 40 ఇళ్ళకు కరెంటు మీటర్లు ఇంటి నెంబర్లపై ఉండగా దళారుల అండతో ఆక్రమించిన 25 ఇళ్లకు ఆక్రమించిన వారి పేరుతోనే ఉన్నాయని సమాచారం. ఈ అవినీతి బాగోతంలో మండల కేంద్రానికి చెందిన ఇద్దరు మాజీ ప్రజాప్రతినిధులు ప్రధాన పాత్ర పోషించారనే ఆరోపణలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. రెవెన్యూ అధికారితో కలసి ఇంటికి ఇంత అంటూ వసూలు చేసుకుని అర్హులకు అన్యాయం చేసారని తెలుస్తోంది. ఈ విషయమై మండల రెవెన్యూ అధికారులను వివరణ కోరగా గతంలో జరిగిపోయిన విషయం గురించి మాకేమీ తెలియదని తప్పించుకునే ధోరణిలో మాట్లాడడం గమనార్హం

### కలెక్టర్ చెప్పిందొకటి..... రెవెన్యూ అధికారులు చేసేది మరొకటి

శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్ లో డబుల్ బెడ్ రూముల కోసం అర్హులైన పేదవారిని గుర్తించాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించగా చర్ల తహసిల్దార్ ఉమ్మడి గ్రామ పంచాయతీలో అర్హులైన పేదవారిని గుర్తించే పనిని పక్కకు పెట్టి కేవలం డబల్ బెడ్ రూమ్ లను ఆక్రమించిన వారి వివరాలతో జాబితాను తయారు చేయడం పలు విమర్శలకు దారితీస్తోంది. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు సంక్షేమ పథకాలను అర్హులకు అందేలా కృషి చేయాలి కానీ ఇలా దొడ్డి దారిన సంక్షేమ పథకాలను పందేరం చేయడం ఎంతవరకు సబబని స్థానికులు చర్చించుకుంటున్నారు. కాగా రెవిన్యూ అధికారులు లక్ష్మీకాలని డబుల్ బెడ్ రూమ్‌లలో ఉంటున్న వారి వివరాలు సేకరించి వెళ్లిన తర్వాత అక్కడ అల్లకల్లోలమే రేగిందని వినికిడి. మధ్యవర్తుల మాటలు విని ఇళ్లను ఆక్రమించుకున్న వారు ఇప్పుడు ఆ ఇళ్ళు తమకు దక్కుతాయో లేవోనని ఆందోళన చెందుతున్నట్లుగా సమాచారం. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని 25 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులైన పేదవారికి పంపిణీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ఇల్లందు హజరత్ నాగుల్ మీరా మౌలా చాన్ దర్గాలో ఘనంగా చాదర్, సందల్ కార్యక్రమం







మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా సాయంత్రం నాలుగు గంటలకు ఇల్లందు దో నెంబర్ బస్తి హజరత్ ఖాసీం దులహ దర్గా షరీఫ్ నుండి మేల తాళాలతో, బాణసంచా పేల్చుతూ సందల్ ను వేలాది మంది భక్తులతో సత్యనారాయణపురం దర్గాకు తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా దర్గా లో కులువై ఉన్న నాగుల్ మీరా నిషానీలను భక్తులు కనులారా దర్శించుకుని దర్గా నిర్వాహకులచే ప్రసాదాలను స్వీకరించారు. శనివారం రాత్రి మౌలాచాన్ దర్గాలో జరిగే వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం భక్తులు ఆదివారం ఉదయం ఇల్లందు పట్టణ వీధుల్లో నిర్వహించే భారీ జులుష్ కార్యక్రమంలో కూడా పాల్గొంటారు. అనంతరం సాయంత్రం జరిగే సలామి వేడుకల్లో పాల్గొని దర్గా నిర్వాహకులచే ప్రసాదలను స్వీకరించిన అనంతరం తిరిగి వెళ్తారు. అయితే గత 23 సంవత్సరాలుగా ఇక్కడ జరుగుతున్న ఉత్సవాలను తిలకించుకునేందుకు రాష్ట్ర నలుమూలల నుండి వేలాది సంఖ్యలో భక్తులు హాజరవుతుంటారు. కోరిన కోరికలను తీర్చే హజరత్ నాగుల్ మీరా దర్గా పై భక్తులకు ఉన్న విశ్వాసం, నమ్మకం అతి గొప్పదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. దర్గా వ్యవస్థాపకులు లక్ష్మీ నారాయణ కులమతాలకు అతీతంగా, సర్వమత సమానత్వాన్ని చాటి చెబుతూ ప్రతి ఏటా ఉత్సవాల నిర్వహించడం సామాన్యమైన విషయం కాదని పలువురు చర్చించుకోవడం గమనార్హం.

## చేతి పంపులు, వాటర్ ట్యాంకుకు మరమ్మత్తులు

మొదటి పేజీ తరువాయి

సుబ్బంపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి జల్లారపు సర్వేశ్వరరావు క్రాంతిపురం గ్రామానికి వెళ్ళి సోలార్ నీటి ట్యాంకును, చేతిపంపులను మరమ్మత్తులు చేసారు. చేతిపంపులలో సిలుము పట్టి పోయి ఉన్న పైపులను తీసివేసి కొత్త పైపులను వేశారు. దీంతో పంపులు బాగుపడ్డాయి. సూర్య దినపత్రిక కథనం వల్ల తమ సమస్య తీరిందని, తాగునీటి కోసం చెలిమె వద్దకు వెళ్ళవలసిన అగత్యం తప్పిందని గ్రామస్తులు సంతోషం వ్యక్తంచేశారు. తమ గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించే దిశగా వార్త రాసినట్లుగానే మండలంలోని మిగిలిన ఆదివాసీ గ్రామాలలో నెలకొన్న సమస్యలను తీర్చేందుకు కృషి చేయాలని వారు అన్నారు. తమ సమస్యను సత్వరమే పరిష్కరించిన పంచాయతీ కార్యదర్శికి, మండల అధికారులకు క్రాంతి పురం గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రభుత్వం తరపున రైతులకు సన్నరకం ధాన్యానికి బోనస్





ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని

**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) –** రైతులకు ప్రభుత్వం సన్నరకం ధాన్యంనకు బోనస్ ఇస్తూందని, ప్రభుత్వం రైతులకు బోనస్ ఇస్తూన్నందుకు స్థానిక శాసన సభ్యులు కూనంనేని సాంబశివరరావు ప్రభుత్వానికి ధన్యవాదములు తెలియజేసారు. శనివారం ది ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ద్వార నిర్వహించబడుతున్న లక్ష్మీదేవిపల్లి మండలంలోని రేగళ్ల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రైతు పండుగ సందర్బంగా రైతులకు శుభాకాంక్షలు తెలియజేసారు, అధికారు రైతులకు ఇబ్బందిలేకుండా ధాన్యం కొనుగోలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారన్నారు. అనంతరం సొసైటి చైర్మన్ మండె వీరహనుమంతరావు మాట్లాడతూ, రైతులకు ప్రభుత్వం సన్నరకం ధాన్యానికి బోనస్ ఇస్తూందని, బోనస్ పొందాలంటే తప్పని సరిగా ప్రభుత్వ నింబందనలను పాటించాలని తేలియజేసారు. అలాగే ప్రభుత్వ మద్దతు దర "ఎ" గ్రేడ్ కు రూ. 2320/- అలాగే "సి" గ్రేడ్ ధాన్యం నకు ప్రభుత్వ మద్దతు ధర రూ.2300/- లుగా ఉంటుందని ఇదికాక సన్నరకం ధాన్యంనకు ప్రభుత్వం అధనంగా రూ. 500/- క్వింటాకు బోనస్ ఇస్తూందని, రైతులు ధళారుల ప్రమేయం లేకుండా నేరుగా దగ్గరలోని కొనుగొలు కేంద్రాలలో ధాన్యంను అమ్మి మద్దతు దరను పొందాలని, తప్పని సరిగా నిబందనల ప్రకారం ధాన్యం యొక్క తేమ శాతం 17% లో ఉండే లాగ రైతులు జాగత్రలు తీసుకోవాలని తెలియజేసారు. రైతులు కూడ సిబ్బందికి సహకారించాలని కొరినారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవిపల్లి ఏఓ రాకేష్, సొసైటి డైరెక్టర్ చంద్రగిరి శ్రీనివాస్‌రావు, కంటెం సత్యనారాయణ, లక్ష్మిదేవిపల్లి మండల ఎస్సై రమణరెడ్డి, టిపిసిసి సభ్యులు నాగ సీతరాములు, ఏఈఓ లత, మానిటరింగ్ ఆఫీసర్ జయశ్రీ, లక్ష్మీదేవిపల్లి మండల మాజీ ఎంపిపి భూక్యా సోనా, మాజీ జెడ్‌పిటిసి బాధావత్ రాంకోటి, తూము చౌదరి, సంఘ సెక్రటరి పండ్ల సారయ్య, రైతులు దేవరగట్ల రాంబాబు, దేవరగట్ల శేషగిరిరావు, దీటి లక్ష్మిపతి, కోళ్ల రాంబాబు, ధారావత్ లక్ష్మా, భూక్య బాలకృష్ణ, తదితర రైతులు పాల్గోన్నారు.

# లెప్రసీ వ్యాధి నిర్ధారణకు సహకరించండి..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)–** ఇంటింటి సర్వేలో భాగంగా లెపర్సి (కుష్టి) వ్యాధిగ్రస్తులను గుర్తించి సకాలంలో చికిత్స అందించాలని, వ్యాధిని సమూలంగా నిర్మూలించాలని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు కే ప్రియాంక అన్నారు. ఆమె తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ దోమల జగదీశ్వర ప్రసాద్, ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి తో కలిసి లెపర్సీ వ్యాధి నిర్మూలన ప్రణాళిక అమలు గురించి మండల సమన్వయ కమిటీ సమావేశం శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిపిఎం ఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ లెప్రసీ వ్యాధి నిర్ధారణకు డిసెంబర్ 2 తేదీ నుండి 15వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు వైద్య సిబ్బంది ప్రతి గృహాన్ని సందర్శించి లేపర్సి వ్యాధి గుర్తింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తారని, సర్వేకు వచ్చిన వైద్య సిబ్బందికి మండల ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ప్రకాష్ రావు అంగన్వాడి సూపర్వైజర్ మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ సి ఎం చర్చి ఫాదర్‌గా సుధాకర్



**టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)–** మండలంలోని సులానగర్ గ్రామంలో ఉన్న ఆర్సీఎం చర్చి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఫాదర్ తాళ్ల సుధాకర్‌ను సులానగర్ మాలపల్లి కోయగూడెం ముత్యాలంపాడు ఎక్స్ రోడ్ గ్రామాల భక్తులు శాలువాతో సత్కరించారు. అనంతరం ఆర్సిఎం చర్చిలో ఫాదర్ తుంపాటి అగస్టీన్‌కు వీడ్కోలు పలుకుతూ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. గత ఏడు సంవత్సరాల నుండి ఆర్సిఎం చర్చి కు సేవలందించిన తుంపాటి అగస్టీన్ మండలంలోని పలు ప్రాంతాలలో చర్చిల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని వారి నేతృత్వంలో ప్రతి పండుగ ఘనంగా జరుపుకున్నామని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల ఫాదర్లు, సంఘ పెద్దలు, యువకులు, గ్రామస్తులు క్రైస్తవ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా బాలాజీ కల్యాణం..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) –** మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన వైష్ణవాలయం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం స్వామివారి కళ్యాణం వైభవోపేతంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం నుంచి స్వామివారికి సుప్రభాత సేవ, అభిషేకం, పుష్పార్చన, అష్టోత్తరం, గోత్రనామార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు ప్రతాపురం ప్రసాదాచార్యులు శ్రీదేవి భూదేవితో వేంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని సంప్రదాయ రీతిలో మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలతో జరిపించారు. స్వామివారి కల్యాణం తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల భక్తులు విచ్చేసి, కలియుగ దైవాన్ని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యం

## గానుగపాడు సొసైటీ చైర్మన్ చెవుల చందర్ రావు



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) –** రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని గానుగపాడు సహకార సంఘం సొసైటీ చైర్మన్ చెవుల చందర్ రావు అన్నారు. రైతు పండుగ వారోత్సవాల్లో భాగంగా శనివారం గానుపాడు సహకార సంఘం కార్యాలయంలో రైతు పండుగ వారోత్సవాలు ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులందరికీ సబ్సిడీపై పచ్చి రొట్ట విత్తనాలు, ఎరువులు, సన్న వడ్లకు రూ 500 లు బోనస్, అలాగే రైతులందరికీ రెండు లక్షల రూపాయలు రుణమాఫీ, రైతు బీమా, అమలు చేస్తుందన్నారు. ఇలా అన్ని విధాలుగా రైతుల సంక్షేమమే కోరుకుంటున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ లంక నరసింహారావు, సొసైటీ వైస్ చైర్మన్ భూపతి ధనలక్ష్మి, సొసైటీ డైరెక్టర్లు ఉన్నం నాగరాజు, రైతులు సంఖ్యలో పాల్గొన్నారు.

# పురాతన రాతి స్థావరాలను సందర్శించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు..





**అన్నపురెడ్డిపల్లి, సూర్య(మేజర్‌న్యూస్)–** మండల పరిధిలోని ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు శనివారం ఖమ్మంజిల్లా పెనుబల్లి మండలం, నీలాద్రీశ్వర స్వామి ఆలయ పరిసరాల్లో ఉన్న పురాతన రాతి స్థావరాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు సుమారు 1200 సంవత్సరాల క్రితం ఆదిమానవులు రాతి స్థావరాలు, రాళ్లపై వారి గీసిన చిత్రాలను పరిశీలించి ఆదిమానవ సంచరించిన ఆనవాళ్లను గుర్తించారు. అనంతరం కాకతీయుల కాలం నాటి నీలాద్రీశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి దేవాలయ ప్రాముఖ్యత గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శంకర్ మహదేవన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆరో తరగతి సాంఘిక శాస్త్రం పాఠ్య పుస్తకాల్లో నీలాద్రీశ్వర రాతి స్థావరాల విషయాలు, ప్రాముఖ్యత గురించి 2012లో అప్పటి ప్రధానోపాధ్యాయుడు, ఇప్పటి మండల విద్యా వనరులశాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్ పొందుపరచడం జరిగిందన్నారు. తెలంగాణ దర్శిని కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు రాతి పురాతన స్థావరాలను సందర్శించారన్నారు. ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులను చరిత్ర కలిగిన ప్రాంతాలకు తీసుకువెళ్తే తెలంగాణ చరిత్రక పర్యటన, సంస్కృతి, ఆచారాలు పట్ల ఆసక్తిని ఆనందాన్ని కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసిన రైతు సంఘం నాయకులు





**దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) –** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పడిన అనంతరం ఎన్నికలలో చేసిన వాగ్దానాలు అమలుపరిచి రైతు శ్రేయస్సు కోసం రైతుల మనుగడను సాగించే దిశలో రైతులకు రుణమాఫీ చేసి, రైతులు పండించిన పంటను ప్రభుత్వమే కొనుగోలు చేసే విధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యం పండించిన రైతులకు ప్రభుత్వ ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం అమ్ముతున్న రైతుల కోసం ఎన్నడూ లేని విధంగా రూ 500 లు బోనస్ ను ఏర్పాటుచేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటాలకు గండుగులపల్లి రైతు వేదిక వద్ద శనివారం రైతులు క్షీరాభిషేకం చేశారు. అనంతరం రైతులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్ నగర్ లో జరుగుతున్న రైతు పండగ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయ రంగంపై ఇచ్చిన సందేశాన్ని రైతులు తిలకించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు, సైన్స్ సిస్టులు వ్యవసాయ రంగంలోని పలు పంటలపై రైతులకు సూచనలు సలహాలు చేశారు. గండగులపల్లి రైతు వేదిక వద్ద మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆలపాటి రామచంద్ర ప్రసాద్, కోపరేటివ్ సైటీ అధ్యక్షులు ఎల్లిన రాఘవరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి శ్రీనివాస్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు,మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కె వి సత్యనారాయణ, గిరిజన సొసైటీ అధ్యక్షులు మడకం రాజేష్, స్థానిక రైతు నాయకులు ఎర్రా వసంతరావు, మండల కాంగ్రెస్ నాయకులు ఎర్ర గొర్ల రాధాకృష్ణ, ఎల్లిన మురళి,మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కాసాని ప్రసాద్, సీనియర్ నాయకులు దొడ్డా భాస్కరరావు, నాచారం మాజీ ఎంపిటిసి గూడపాటి వెంకటరావు, మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాసిరకం కాస్మోటిక్స్, నిత్యవసర సరుకులు సరఫరా చేస్తే వేటు తప్పదు





గిరిజన సహకార సంస్థ జీఎం సీతారాం నాయక్

**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–** గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు గురుకుల పాఠశాలకు జిసిసి ద్వారా సరఫరా చేసే కాస్మోటిక్స్ , నిత్యవసర సరుకులు నాణ్యతగా లేకపోతే సంబంధిత అధికారులపై వేటు తప్పదని గిరిజన సహకార సంస్థ జిఎం సీతారాం నాయక్ అన్నారు. నాణ్యత లేని కాస్మోటిక్స్ నిత్యవసర సరుకులు సరఫరా జరిగినట్టు తెలిస్తే సంబంధిత మేనేజర్, అకౌంటెంట్, గోడౌన్ మేనేజర్ల ను సస్పెండ్ చేసి శాశ్వతముగా ఇంటికి పంపించే చర్యలు తీసుకుంటామన్నారు. కాస్మోటిక్స్ నిత్యావసర సరుకులు మేనేజర్, అకౌంటెంట్ పరిశీలించిన తర్వాత సకాలంలో పాఠశాలలకు అందజేయాలని ఆయన సూచించారు.శనివారం ఐటిడిఏ సమావేశం మందిరంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని గిరిజన సహకార సంస్థ సొసైటీల మేనేజర్లు ,అకౌంటెంట్లతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ నేపథ్యంలో జిసిసి జిఎం సీతారాం నాయక్ మాట్లాడారు.ఇటీవలే రాష్ట్రంలో ఆశ్రమ పాఠశాలలో, గురుకులాలు వసతిగృహాలలో నాసిరకం ఆహార పదార్థాల వలన విద్యార్థిని, విద్యార్థులు అస్వస్థతకు గురికావడం అందరికీ తెలిసిన విషయమేనని, విద్యార్థినీ విద్యార్థులకు అనారోగ్యపరంగా ఏ సమస్య వచ్చిన ఆహార పదార్థాల లోపం వల్ల జరిగిందని తెలిస్తే సంబంధిత అధికారులే బాధ్యులు అని అన్నారు.జిసిసి గోడౌన్ నుంచి సరఫరా జరుగుతున్న ప్రతి వస్తువు నాణ్యత గా ఉండాలని సంబంధిత ఇన్స్టిట్యూషన్లకు సకాలంలో సరఫరా చేసి సంబంధిత హెచ్ఎం, వార్డెన్, ప్రిన్సిపాల్ నుండి ఎన్ఓసి రిపోర్టు తీసుకోవాలని ఆయన సూచించారు.గోడౌన్స్ ను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, నాణ్యతగా లేని వస్తువులు, డేట్ అయిపోయిన సరుకులు వెంటనే వాపస్ చేయాలని, ఏ వస్తువు సరఫరా చేసిన తప్పనిసరిగా సంబంధిత అధికారుల నుండి రాతపూర్వకంగా సరుకుల నాణ్యతకు సంబంధించిన వివరాలు తీసుకొని ఫైల్ చేయాలన్నారు. సివిల్ సప్లై ద్వారా జిసిసికి వచ్చే బియ్యం నాణ్యత గా ఉందా? లేదా ముందుగానే పరిశీలించి సన్న బియ్యం మాత్రమే సంబంధిత ఇన్స్టిట్యూషన్లకు , హాస్టళ్లకు సరఫరా జరగాలన్నారు.అడవి ప్రాంతాలలో నివసించే గిరిజన కుటుంబాల నుండి సేకరించే అటవీ ఫలాలు మధ్య దళారుల బారిన పడకుండా తప్పనిసరిగా జిసిసి డిఆర్ డిపోలకు గిరిజనులు నేరుగా తీసుకొచ్చి అమ్ముకునేలా సంబంధిత సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలియజేశారు. జిసిసి నుండి సరఫరా చేసిన నిత్యవసర వస్తువులు నాసిరకంగా ఉన్నవని, నాణ్యత సరిగా పాటించడం లేదని హెచ్ఎం, వార్డెన్, ప్రిన్సిపాల్ నుండి గాని ఇతరుల నుండి ఫిర్యాదులు వచ్చినచో సంబంధిత జిసిసి మేనేజర్లు, అకౌంటెంట్లను శాఖపరమైన చర్యలతో పాటు సస్పెండ్ చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. భద్రాచలంలోని గురుకుల పాఠశాలను గురుకులం ఆర్సిఓ నాగార్జున రావు తో కలిసి ఆయన సందర్శించి, పాఠశాలలో జిసిసి ద్వారా నాణ్యమైన సరుకులు సరఫరా అవుతున్నది లేనిది విద్యార్థినిలను అడిగి తెలుసుకుని, పాఠశాలకు కావలసిన వస్తువుల జాబితా ఇండెంట్ సకాలంలో సమర్పించి నాణ్యతతో కూడిన సరుకులు తెప్పించుకోవాలని సంబంధిత ప్రిన్సిపాల్ కు ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎంజిసిసి సమ్మయ్య, జిసిసి మేనేజర్లు లక్ష్మీజి, నరసింహారావు, జయరాజ్, పాపారావు, లక్ష్మణరావు, దీప్లాల్ ,భూషయ్య, జిసిసి సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం 1, డిసెంబర్ 2024

# మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లను వినియోగంలోకి తేవాలి





జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్..

**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్‌న్యూస్)–** కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లు గడిచిన రెండేళ్లుగా నిరుపయోగంగా ఉన్నాయని, తక్షణమే వాటిని వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన షాపింగ్ కాంప్లెక్స్ లను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌ల్లో వారం, పది రోజుల్లో మహిళా సంఘాలతో ఫుడ్ కోర్టులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. షాపులను సుందరంగా తీర్చిదిద్ది వాటిని మహిళలకు అప్పగించి వివిధ రకాల ఫుడ్‌స్టాల్స్‌ను అందుబాటులోకి తేనున్నట్లు చెప్పారు. వివిధ రకాల టిఫిన్స్, స్నాక్స్, భోజనంతో పాటు రుచికరమైన ఆహార పదార్థాలను మహిళా సంఘాలు తయారు చేసుకొని ఇక్కడే వ్యాపారాలు జరుపేలా చూస్తామన్నారు.ఈ షాపింగ్ కాంప్లెక్స్ ద్వారా మహిళలకు ఆర్థిక భరోసా లభించేలా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. షాపింగ్ కాంప్లెక్స్ లకు చుట్టూ సోలార్ లైటింగ్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎం.విద్యాచందన, మున్సిపల్ కమిషనర్ శేషాంజనేయ స్వామి, కౌన్సిలర్ రుక్మాంధర్ బండారి, అధికారులు, స్థానికులు ఉన్నారు.

# జిల్లా కేంద్రంలో విజయవంతమైన ప్రభుత్వ విద్యాసంస్థల బంద్ : పిడిఎస్‌యు




**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)** – తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థలో ఫుడ్ పాయిజన్ ఘటనలకు రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరి నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా శనివారం ప్రభుత్వ విద్యాసంస్థల బంద్‌కు పిడిఎస్‌యు, యూఎస్ ఎఫ్ఐ, ఏఐఎస్‌బి రాష్ట్ర కార్యవర్గలు పిలుపునిచ్చారు.దీనిలో భాగంగా జిల్లా కేంద్రంలో పిడిఎస్‌యు అధ్వర్యంలో బంద్ విజయవంతం చేయటం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి జె గణేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థలు సమస్యలకు నిలయాలుగా మారాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్న సందర్భంగా ఆ సంబరాల ఏర్పాట్ల మీద ఉన్న పాలకులు, ప్రభుత్వ అధికారులు విద్యారంగానికి మంత్రిని కేటాయించలేకపోవడం విచారకరమన్నారు. గత ప్రభుత్వ విద్యార్థి వ్యతిరేక విమానాలను నేటి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదన్నారు. పేద విద్యార్థులు ఉన్నత విద్య కోసం కుటుంబాలకు దూరంగా వసతిగృహాల్లో ఉంటూ విద్యనభ్యసిస్తున్న వారికి పౌష్టికాహారం, సన్న బియ్యం తో భోజనం అందించాలని డిమాండ్ చేస్తుంటే, గత కొద్ది రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా విషా అహార సంఘటనలు విద్యార్థులను గురుకులాలలో భయభ్రాంతుల మధ్య జీవించేలా చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు.గురుకులాలు ఏర్పడిన నాటి నుండి నేటికీ అద్దె భవనాల్లో నిర్వహిస్తూ సరైన తరగతి గదులు, వసతి గదులు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అవి చాలావనట్టు నేడు వరసగా విషాహారాలతో మానసిక ఇబ్బందికి గురవుతున్నారన్నారు. గురుకులాలలో, ప్రభుత్వ పాఠశాలలో సరిపడా సిబ్బంది లేరన్నారు. తక్షణమే విద్యారంగానికి మంత్రిని కేటాయించాలని, విద్యారంగ సమస్యల పైన దృష్టిని కేంద్రీకరించాలని, సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఉద్యమాలను ఉదృతం చేస్తామని ప్రభుత్వాన్నిహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు. బి సాగర్ జి అశోక్, ఆర్ కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సుదర్శనం రంగనాథ్ పదవి విరమణ మహెూత్సవం







వందలాది అభిమానుల సన్మానం

**అన్ని పార్టీల ట్రేడ్ యూనియన్ ప్రతినిధుల అభినందనలు పొందిన రంగనాథ్**

**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** సుదర్శనం రంగనాథ్ అనే సింగరేణి కార్మికుడు కొడుకు అంటే వీడేరా అన్న చందంగా తల్లిదండ్రులను ఎంతో ఆప్యాయంగాచూస్తూ కావలసినవి సమకూరుస్తూ తల్లిదండ్రుల అభిమానం పొందాడు . అంతేకాకుండా తన ఇద్దరు కూతుర్లు మనశ్విని మౌనిక కోరుకున్న చదువు ను చదివించి తమకు ఇష్టమైన పెళ్ళికొడుకులకు ఇచ్చి పెళ్లి చేశాడు. తండ్రి అంటే ఇతనే రా భర్త అంటేఈయనే రా అన్న మాదిరిగా కుటుంబ అభిమానాన్ని పొందుతున్న ఆయన జన్మ ధన్యమని పేర్కొనవచ్చు. అంతేకాకుండా మానవసేవయే మాధవ సేవ అనుకొని తనకిష్టమైన పార్టీలో చేరి ప్రజా సేవకు అంకితమైన వ్యక్తి సుదర్శనం రంగనాథ్. ఇల్లందుకు చెందిన సుదర్శనం రంగనాథ్ సింగరేణి కార్మికుడిగా 32 సంవత్సరాలుగా సింగరేణి కాంగ్రెస్ కంపెనీ లిమిటెడ్ లో పనిచేసి శనివారం జెకె 5 ఓసిలో పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా సింగరేణి డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన రంగనాథ్ పదవి విరమణ సన్మాన కార్యక్రమానికి ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ హర్సింగ్ నాయక్, దిండిగల రాజేందర్, ఎండి అబ్దుల్ నబీ, సనా రాజేష్, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం యూనియన్ ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు జాఫర్, వివిధ పార్టీలకు చెందిన ట్రేడ్ యూనియన్ నాయకుల బృందం తండోపతండాలుగా వచ్చి పూలమాలలు వేసి శాలువాలు కప్పి తమ అభిమానాన్ని చాటుతూ సత్కరించారు. అనంతరం జె కేసీఆర్ క్లబ్లో ఇదే రోజు శనివారం మధ్యాహ్నం పదవి విరమణ శుభాకాంక్షలు ప్రాణాలు తీసిన పైసలు పుస్తకావిష్కరణ అభినందనలు అనే కార్యక్రమం తో పాటు భోజనాన్ని కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సింగరేణి కార్మికుడిగా పని చేసిన సుదర్శనం రంగనాథ్ కార్మికుడిగా ఒకవైపు బాధ్యతలు నిర్వహిస్తూ అంచలంచలుగా ఎదుగుతూ సాటి కార్మికుల గుండెల్లో తన స్థానాన్ని పదిల పరిచుకుంటూ మరోవైపు టి ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులుగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. అనంతరం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంగం గుర్తింపు యూనియన్ ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులుగా పదవి చేపట్టారు. ప్రస్తుతం తెలంగాణ బొగ్గు గాని కార్మిక సంఘం డిప్యూటీ ప్రధాన కార్యదర్శిగా పదవి బాధ్యతలు చేపట్టిన రంగనాథ్ మచ్చలేని మనిషిగా వివాద రహితుడుగా సౌమ్యుడిగా పేరుగాంచారు. ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్టేట్ కబడ్డీ పోటీలను ఇల్లందు సింగరేణి గ్రౌండ్ లో నిర్వహించే క్రమంలో యాంకర్‌గా పనిచేసి పోటీలను విజయవంతం చేయడంలో కీలకపాత్రను పోషించారు. అంతేగాకుండా కథా రచయితగా 120 కథలను రాశారు. అత్యధిక శాతం బహుమతులు పొందిన కథలే ఉన్నాయనడంలో సందేహం లేదు. నేడు తన పదివీవిరమణ కార్యక్రమంలో" ప్రాణం తీసిన పైసలు" అనే బహుమతి పొందిన కథతోపాటు 24 కథలతోకూడిన కథల సంపుటి పుస్తకాన్ని తెలంగాణ రాష్ట్ర తెలంగాణ రాష్ట్ర సమితి వ్యవస్థాపక ముఖ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ చే ఆవిష్కరింపజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం యూనియన్ ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు జాఫర్, ఇల్లందు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు కటకంపద్మావతి, జే కే శ్రీను, సిలువేరు సత్యనారాయణ, మల్లెల వెంకటేశ్వర్లు ,యాకూబ్ షావలి ఏఐటియుసి ప్రతినిధి బృందం, ఐ ఎన్ టియు సి ప్రతినిధి బృందం, సింగరేణి అధికారులు, బంధువులు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల బంద్ విజయవంతం : వామపక్ష విద్యార్థి సంఘాలు






**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) :** ప్రభుత్వ పాఠశాలలోని సమస్యలు పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కలుషితానికి కారకులను శిక్షించాలని పిడిఎస్‌యు జిల్లా నాయకులు గంగాధర గణేష్,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బయ్యా అభిమన్యు పిడిఎస్యు జిల్లా నాయకులు వివేక్ అన్నారు.వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల బంద్ సందర్భంగా ఇల్లందు కేంద్రంలో శనివారం ప్రభుత్వ పాఠశాలల క్లాసులను బైకాట్ చేసి బందు నిర్వహించారు.ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ర్యాంకులు తీసుకురావాలని ప్రభుత్వాలు హామీలను ఇస్తున్నారే తప్ప విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో పౌష్టికాహారం లోపంతో ఉండడం వల్ల, కలుషితం అవ్వడం వల్ల అనేకమంది విద్యార్థులు ఆస్పత్రుల పాలవుతున్న పరిస్థితి రాష్ట్రంలో నేడు నెలకొన్నదని విమర్శించారు. మాగనూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ఉన్నత పాఠశాలలో 2 సార్లు విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కావడంతో జిల్లా అధికారుల పర్యవేక్షణ జిల్లా అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని స్పష్టంగా అర్థం అవుతున్నదన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం గడుస్తున్నప్పటికీ నేటికీ విద్యా శాఖ మంత్రి నీ నియమించ లేదంటే ప్రభుత్వానికి విద్యా వ్యవస్థ పై ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం చేసుకోవచ్చని విద్యశాఖ మంత్రి లేకపోవడంతో విద్యా సంస్థల పైన పర్యవేక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు.మండల కేంద్రంలో ఎంఈఓ పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ , ఇన్చార్జిలను పెట్టి నడిపిస్తున్న పరిస్థితి ఉన్నదనీ తెలిపారు.వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ధాన్యం పండించటంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రంకు మొదటి స్థానం - మండె




**చుంచుపల్లి,సూర్య (మేజర్‌న్యూస్)–** ధాన్యం పండించటంలో తెలంగాణ రాష్ట్రం దేశంలో మొదటి స్థానం లో ఉందని కొత్తగూడెం సహకార సంఘ కార్యాలయంలో అధ్యక్షులు మండె వీరహనుమంతరావు పేర్కొన్నారు. శనివారం మండలపరిధిలో హౌసింగ్ బోర్డు లోని కొత్తగూడెం సహకార సంఘ కార్యాలయంలో రైతే రాజు పండగను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా అయన మాట్లడతూ తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ప్రతిష్ఠత్మాకంగా తీసుకున్న నిర్ణయంలో భాగంగా ఒకే దఫాలో రూ 2 లక్షలు రుణమాఫీ, ధాన్యం కొనుగోలులో క్వింటకి రూ 500 ల బోనస్ ను ఇస్తున్న ముఖ్యమంత్రి, వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు రైతుల తరుపున ధన్యవాదములు తెలియజేసారు. సంఘం ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలు 12 ప్రారంభించామని, ధాన్యం అమ్మిన రైతులకు మద్దతు ధర తో పాటు బోనస్ చెల్లించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటి సెక్రటరి పండ్ల సారయ్య, రైతులు జోనేబోయిన వెంకటేశ్వర్లు, గోసుక కోటేశ్వర రావు తదితర రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలు భద్రరావు మృతి

**నివాళులర్పించిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**



**సుజాతనగర్, సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలోని నాయకులగూడెంకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలు భద్రరావు పార్థివదేహానికి టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు నిబద్ధత కలిగిన భద్రరావు మృతి పార్టీకి తీరని లోటని, పార్టీకి ఎన్నో ఏళ్లుగా ఆయన నిస్వార్ధ సేవలందించారన్నారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంత్ రావు,వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, మండే శ్రీను, లింగానాయక్, రవీందర్, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ఆరోగ్య సమస్యలకు వ్యాయామం పరిష్కారం

**-దేహ దారుఢ్య విజేతలకు సత్కారం.**

**-విశ్వశాంతి లో శారీరిక ఆరోగ్యం పై అవగాహన.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

" ఆరోగ్యమే మహాభాగ్యం" అనే సూక్తి అందరికీ స్ఫూర్తిదాయకం కావాలని, వ్యాయామం ఒక దిన చర్యగా భావించాలని దేహ దారుఢ్య శిక్షకులు కంచేటి కోటేశ్వరరావు , సత్యసాయి అన్నారు.విశ్వశాంతి విద్యాలయంలో శనివారం విద్యార్థులకు శారీరక ఆరోగ్యం (ఫిట్నెస్) పై వీరు అవగాహన కల్పించారు. కొన్ని వ్యాయామాలు వారు చేస్తూ విద్యార్థులచే చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక ఆరోగ్య సమస్యలకు వ్యాయామం పరిష్కారం చూపుతుందన్నారు. మానసిక ఆరోగ్యం అనేది శారీరక ఆరోగ్యంతో ముడిపడి ఉందన్నారు. సరైన నిద్ర, పౌష్టికాహారం తో కూడిన వ్యాయామం అవసరమన్నారు. ఈ సందర్భంగా విశ్వశాంతి యాజమాన్యం పసుపులేటి నాగేశ్వరరావు, నరుకుల్ల సత్యనారాయణ వీరిని శాలువాలతో సత్కరించారు. దేహదారిద్య పోటీలో కంచేటి కోటేశ్వరరావు2014, 15 ,16 ,17 ,18 సంవత్సరాల్లో



మూడుసార్లు జిల్లా స్థాయిలో, మూడుసార్లు రాష్ట్రస్థాయిలో , రెండుసార్లు విజయవాడలో జిల్లా స్థాయిలో వివిధ విభాగాల్లో బహుమతులు సాధించారు.ప్రస్తుతం పర్సనల్ ఫిట్నెస్ ట్రైనర్ గా పనిచేస్తున్నారు. 2019లో సత్తుపల్లి లో కోటి గ్రౌండ్ ఫిట్నెస్ శిక్షణ ప్రారంభించారు.జే వి యర్ ప్రభుత్వ కళాశాల మైదానంలో ప్రతిరోజు ఉదయం సాయంత్రం, శిక్షణ ఇస్తున్నారు. సత్య సాయి కే జి ఎఫ్ లో జూనియర్ ఫిట్నెస్ ట్రైనర్ గా చేస్తున్నారు. విజయవాడలో జరిగిన జోనల్ స్థాయి పోటీలో బహుమతి సాధించారు.

# ధాన్యం కొనుగోలు చేయాలని రైతుల ఆందోళన

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



పెనుబల్లి మండలం తాళ్లపంట గ్రామంలో రైతులు ఆందోళన చేపట్టారు. తాళ్లపెంట గ్రామం పెనుబలి సొసైటీ పరిధిలో ఉన్నందున తాళ్లపంట రైతులు పండించిన ధాన్యాన్ని ము ముదుగులు కొనుగోలు చేసేందుకు సొసైటీ పరిధిలోని టేకులపల్లి సెంటర్ ఇవ్వాలని రైతుల కోరుతున్నారు. బ్రహ్మలకుంట పరిధిలోని కొనుగోలు సెంటర్లో ఇంతవరకు కొనుగోలు జరగలేదని తాళ్లపంట గ్రామంలో 150 మంది రైతుల ధాన్యం సుమారు 30 వేల టిక్కీలు సిద్ధంగా ఉన్నాయని టేకులపల్లికి సెంటర్ ఇవ్వడంతో కొనుగోలు జరుగుతాయని రైతుల కోరుతున్నారు. తుఫాను ప్రభావంతో ఆకాశం మేఘావృతమై వర్షం కురిసే పరిస్థితిలో ఉందని వర్షం కురిస్తే వడ్లు తడిసి తాము పూర్తిగా నష్టపోవడం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. టేకులపల్లిలో ఐకేపీ కేంద్రం ఏర్పాటుచేసి వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేసి ఎగుమతి చేయాలని తాళ్లపంట రైతుల ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం

**-ఫుడ్ పాయిజన్, -ఘటనలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి**

**- ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శివనాయక్**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

రాష్ట్రంలో ఫుడ్ పాయిజన్ ఘటనలపై రాష్ట్ర ప్రభుత్వం వైఖరిని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగాప్రభుత్వ పాఠశాలలు బంద్ విజయవంతం .స్థానిక సత్తుపల్లి ఏఐఎస్ఎఫ్ మండల సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలు బంద్ నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి శివనాయక్మాట్లాడుతూజిరాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో గురుకులాలలో,ఆశ్రమ పాఠశాలల్లో ,కేజీబీవీపీ హాస్టల్లో జరుగుతున్న ఫుడ్ పాయిజన్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం విద్యారంగం పట్ల నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తుందన్నారు నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యను పరిరక్షిస్తానని చెప్పి రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో గురుకుల హాస్టల్ లో కేజీవీబీలలో తరచుగా ఫుడ్ పాయిజన్ జరిగి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రభుత్వం వారిపట్ల మొండి వైఖరి అవలంబిస్తుందనిఅన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని




విడనాడి ఫుడ్ పాయిజన్ సంఘటనలపై విచారణ జరిపించాలన్నారు మరలా ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలని అని లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమంలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సునీల్ రాజేష్ నాగరాజు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ ప్రకాష్ ఏఈవోకు సన్మానం..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి నవంబర్ 30)గత కొన్ని సంవత్సరాలుగా మండలం లో వ్యవసాయ శాఖలో పనిచేసి ఉద్యోగ విరమణ చేస్తున్న మండల విస్తరణాధికారి పీ.ప్రకాశంను అధికారులు, ప్రజాప్రతినిధులు సన్మానించారు.శనివారం రొట్టమాకురేవు రైతు వేధికలో నిర్వహించిన రైతు పండుగ సందర్భంగా ఏఈవోను శాలవలతో సన్మానించారు.ఈసందర్బంగా ఏవో బీ.అశోక్కుమార్ ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్లు మాట్లాడుతూ కారేపల్లి మండలంలో 13 ఏండ్లు సర్వీసు చేసి రైతుల అభిమానాన్ని చూరగొన్నారని కొనియాడారు. ఏఈవో సన్మానించిన వారిలో సోసైటీ ఉపాధ్యక్షులు దారావత్ మంగీలాల్, డ్కెరక్టర్లు అడ్డగోడ ఐలయ్య,బానోత్ హీరాలాల్,డేగల ఉపేందర్,కొత్తూరి రామారావు, రైతులు దారావత్ భద్రునాయక్,బానోత్ రంజీత్,బానోత్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేయాలి -ఏఐపీకేఎంఎస్

**-సింగరేణి తహసీల్దార్కు వినతి..**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి నవంబర్ 30)కాంగ్రెసు ప్రభుత్వం హామీ ఇచ్చిన 6 గ్యారంటీలను వెంటనేఅమలు చేయాలని అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు డిమాండ్ చేశారు.శనివారం ప్రభుత్వ హామీలు, వ్యవసాయకార్మికుల సమస్యలపై తహసీల్దార్ సంపత్కుమార్కు వినతిపత్రం అందజేశారు.ఈ సంధర్బంగా పీకేఎంఎస్ నేత హనుమంతరావు మాట్లాడుతూ.. ఆరుగ్యారంటీలు అరకొర అమలు చేసి ఎన్నికల హామీ అమలు చేసినట్లు ప్రచారం చేసుకుంటుందని విమర్శించారు. మహిళలకు నెలకు రూ.2500 అమలు కావటం లేదన్నారు.ఆరోగ్యశ్రీ ద్వారా అన్ని రకాల జబ్బులకు వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయకార్మికులకు సమగ్ర చట్టం చేయాలన్నారు.వ్యవసాయకార్మికుల సమస్యలపై ఈనెల 2న ఖమ్మంలో జరుగు ధర్నా జయప్రదం చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో ఏఐపీకేఎస్ ఖమ్మం డివిజన్ అధ్యక్షుడు గుగులోతు తేజ నాయక్,మండలం నాయకులు వేములపల్లి వీరన్న,రావుల నాగేశ్వరరావు,వడ్డే వెంకటేశ్వర్లు,ధరావత్ సక్రు నాయక్,కోయల శ్రీనివాసరావు, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా వనసమారాధన

**-ఉసిరి చెట్టుకి ప్రత్యేక పూజలు**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

భక్తరామదాసు సర్వీస్ సోసైటీ ఆధ్వర్యంలో శనివారం వనసమారాధన కార్యక్రమం ను అంగరంగ వైభవంగా నిర్వహించారు. తొలుత ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆటా,పాటలతో సందడి చేశారు. మండలం లోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన సోసైటీ సభ్యులు, వివిధ సంఘాల ప్రతినిధులు సహపంక్తి భోజనాలు చేశారు.సోసైటీ సభ్యులు వనంలో ఉల్లాసంగా గడిపారు.ఈ కార్యక్రమంలో సోసైటీ అధ్యక్ష, కార్యదర్శి లు పొన్నగాని శ్రీనివాస్, తెల్లగొర్ల లింగస్వామి, మచ్చా రఘుపతిరావు, గంజికుంట్ల వెంకన్న, పాలడుగు పూర్ణచందర్ ప్రసాద్, నెల్లూరి వీరబాబు, కె.వీ.చారీ,యలమద్ది లెనిన్,భాస్కరావు, యం.రేణుక తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో పత్తి వ్యాపారులకు నోటీసు..

**-మండలంలో పత్తి కొనుగోలుదారుల కాంటాల స్వాధీనం..**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి నవంబర్ 30) మండలంలో ల్కెసెన్స్ లేకుండా పత్తి కొనుగోలు చేస్తున్న వ్యాపారులకు ఇల్లందు మార్కెట్ కమిటీ అధికారులు శనివారం నోటీలు జారీ చేయటంతో పాటు వారి వద్ద ఉన్న కాంటాలను స్వాధీనం చేసుకున్నారు. ఇల్లందు మార్కెట్ కమిటీ చ్కెర్మన్ బీ.రాంబాబు పత్తి వ్యాపారస్తులతో సమావేశమై వ్యాపారులు తప్పనిసరిగా ల్కెసెన్స్ తీసుకోవాలని లేనిచో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ల్కెసెన్స్కు దరఖాస్తులు చేసుకోవాలని వ్యాపారస్తులకు సూచించారు.అయినా ల్కెసెన్స్ లేకుండా వ్యాపారాలు నిర్వహిస్తుండగా మార్కెట్ కమిటీ కార్యదర్శి నరేష్ కుమార్ ఆధ్వర్యంలో అధికారులు దాడులు చేశారు.కారేపల్లి మండలంలో 10 మంది వ్యాపారులకు నోటీసులు ఇచ్చినట్లు అధికారులు తెలిపారు.ఈదాడులలో మార్కెట్కమిటీ సూపర్వైజర్ శ్రీనివాసరావు,లక్ష్మయ్య, మధు, హరికృష్ణ,మోహన్రావు, రంజిత్, చందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ ఉద్యోగులకు ఘన సన్మానం

## ఐ.ఎన్.టి.యు.సి బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతికుమార్



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసి లో ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో సింగరేణి సంస్థలో సుమారు 34 సం.లుగా విధులు నిర్వహిస్తూ శనివారం రోజున పదవి విరమణ చేయుచున్న మహమ్మద్ అఫ్జల్ ( ఈ పి ఆపరేటర్ ), ఆర్.కృష్ణం రాజు ( సర్వే మజ్దూర్ ), ఉద్యోగులను ఐ.ఎన్.టి.యు.సి ఇంచార్జ్ ఫిట్ సెక్రటరీ ఐ.వి రెడ్డి ఆధ్వర్యంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని అభినందన జ్ఞాపికను అందజేసి పూలమాలలతో, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఫ్జల్, కృష్ణంరాజు గత 34 ఏళ్ల క్రితం సింగరేణి సంస్థలో నియామకమై రక్షణ, క్రమశిక్షణతో విధులు నిర్వహించి సంస్థ పురోభివృద్ధికి సహకరించారని వారిని అభినందించారు. సింగరేణి సంస్థలో ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి అని యాజమాన్యం అప్పగించిన పనులను తమ శక్తి మేరకు నిజాయితీతో నిబద్ధతతో వారికి అప్పగించిన పనిని రక్షణ, క్రమశిక్షణ పూర్తిచేసే వారిని పదవి విరమణ పొందిన ఉద్యోగులు అఫ్జల్, కృష్ణంరాజు అధికారుల, సూపర్వైజర్ల, తోటి ఉద్యోగుల మన్ననలు పొందారన్నారు. వారు విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన సందర్భంగా వారి రిటైర్మెంట్ జీవితం ఆయురారోగ్యాలతో పాటు సుఖ సంతోషాలతో కుటుంబ సభ్యులతో కలిసి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి సెంట్రల్ కమిటీ నాయకులు జె.రాజేశ్వరరావు, బ్రాంచ్ నాయకులు కాసర్ల సమ్మయ్య, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ సురేష్, అశోక్, రామస్వామి, చంద్రశేఖర్, తిరుమలరావు, చాంద్, మురళి, రాజశేఖర్, బాలకృష్ణ, రఫీ, కుమారస్వామి, శ్రీనివాసరావు, రాము, కాల్వల శ్రీనివాస్, సత్యనారాయణ, భూక్య రమేష్, మోహన్ రావు, కట్ట కృష్ణ, కాజా, రమేష్ ఇతర ముఖ్య నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాల్లో ఆటపాటలతో ఆధునిక సిలబస్ తో విద్యాబోధన

**– ఐసిడిఎస్ ఆర్జెడి ఝాన్సీ లక్ష్మీబాయి.**



**కల్లూరు సూర్య న్యూస్ (నవంబర్30)**

అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు ఆటపాటలతో ఆధునిక సిలబస్ తో రూపొందించిన విద్యా బోధన నిర్వహిస్తున్నామని ఆర్జెడి ఝాన్సీ లక్ష్మీబాయి అన్నారు. కల్లూరు ప్రాజెక్ట్ సిడిపిఓ నిర్మలా జ్యోతి ఆధ్వర్యంలో కల్లూరు పట్టణములోని 10,12, ఖాన్ ఖాన్ పేట 2, అంగన్వాడి కేంద్రాల్లో కల్లూరు సెక్టార్ సూపర్వైజర్ సంధ్యారాణి, పేరువంచ సెక్టార్ సూపర్వైజర్ భవాని పర్యవేక్షణలో అంగన్వాడీ టీచర్లు రూపొందించిన కార్నర్స్ ను పరిశీలించి చిన్నారులతో సరదాగా గడిపారు. ప్రీ స్కూల్ విద్యా బోధన, కార్నర్స్, రిజిస్టర్లు పరిశీలించిన అనంతరం ఝాన్సీ లక్ష్మీబాయి మాట్లాడుతూ 2023- 24 విద్యా సంవత్సరం నుంచి నవీకరించిన పూర్వ ప్రాథమిక విద్య సిలబస్ తో రూపొందించిన ఆధునిక విద్యాబోధన జరుగుతుందని, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. చిన్నపిల్లలకు అర్థమయ్యే విధంగా జంతువులు, పక్షుల పై రూపొందించిన కథలు, పొడుపు కథలతో, ఆట వస్తువులతో ప్రైవేట్ ప్లే స్కూల్స్ దీటుగా క్రమశిక్షణ కలిగిన విద్యాబోధన జరుగుతుందన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. గర్భిణీగా గుర్తించిన దగ్గర్నుంచి అంగనవాడి కేంద్రాల్లో పేరు నమోదు చేసుకుని అందించే పోషక విలువలు కలిగిన ఆహారం, వ్యాధి నిరోధక టీకాలు, సలహాలు సూచనలు పాటించి, ప్రభుత్వ హాస్పిటల్లోనే ప్రసవాలు జరగాలన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాలు, ఆరోగ్య సూత్రాలు తెలియజేసే విధంగా సామూహిక సీమంతాలు, అక్షరాభ్యాసాలు, అన్నప్రాసనలు నిర్వహిస్తున్నామన్నారు. అంగన్వాడి టీచర్లు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహారాన్ని స్వయముగా తయారు చేసి ప్రదర్శించిన ఆహార పదార్థాలను తీసుకొని సంపూర్ణ ఆరోగ్యం గా ఉండాలన్నారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధులు దరి చేరకుండా ఉంటాయన్నారు. అంగన్వాడి కేంద్రాల పనితీరుపై పూర్తి సంతృప్తిని వ్యక్తపరిచారు. పెనుబల్లి సెక్టార్ మీటింగ్లో టీచర్లకు యాప్ లపై తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో, టీచర్లు సావిత్రి, రాజకుమారి, లక్ష్మీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలపై కళాకారుల ఆట పాట

## ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం యనమల రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ల ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక శాఖ నేతృత్వంలో కళాకారుల బృందం శనివారం మండల పరిధిలోని కలకోట, బ్రాహ్మణ పల్లి, చొప్పకట్లపాలెం గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించారు. తెలంగాణ లోని ప్రజా ప్రభుత్వం సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలలో గ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు గురించి, ఆరోగ్యశ్రీ ఐదు లక్షల నుంచి పది లక్షల వరకు పెంచిన విధానము, రూ.500 కి వంట గ్యాస్ వంటి పథకాలపై మాట ,పాట ద్వారా ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, కళాకారుల బృందం రథసారథి చాపలమడుగు, కోటేశ్వరరావు, సభ్యులు మునగాల వెంకటరత్నం, బీరెల్లి రమణ, కొమ్ము రమేష్, మేడ ముత్తయ్య రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శాంతిని స్థాపించుటకు వచ్చిన యేసుక్రీస్తు




**– అలవాల కరుణాకర్**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

ప్రపంచానికి శాంతిని ప్రకటించాటానికి దేవుని కుమారుడు, అనవవుడిగా భూమి మీద జన్మించాడని అలవాల కరుణాకర్ అన్నారు. సత్తుపల్లి పట్టణములో హోప్ మినిస్ట్రీస్ వారు 4 రోజులు నిర్వహించిన " జాతీయ ప్రార్ధనా పండుగలు " ముగింపు సభలో కరుణాకర్ మాట్లాడారు. ప్రతీ రోజు 20000/ ఇరువది వేల మంది పాల్గొన్న సభలు ఘనంగా జరిగించిన, హోప్ మినిస్ట్రీస్ డైరెక్టర్ శామ్యూల్ జాషువా గెద్దం గారికి సత్తుపల్లి ఏరియాలో ఉన్న పాస్టర్స్ మరియు క్రిస్టియన్స్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ప్రార్ధనా పండుగులకు హాజరి శుభాలు తెలియజేసిన స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ రాగమయి దయానంద్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. దేవుడి మీద భక్తి ఉన్నవారు క్రిస్టియన్స్ ని వెతిరేకిస్తున్నారు. అటువంటి వారి వలన మత సామరస్యం కోల్పోయి అల్లర్లు జరిగే ప్రమాదం ఉందని కరుణాకర్ అన్నారు. కార్యక్రమములో ఎన్. సి. సి. వ్యవస్థపాక అధ్యక్షులు డాక్టర్ శ్యామ్ పాల్, నేషనల్ సెక్రటరీ జనరల్ సైలివ్య జయదేవ్, జాతీయ ఉపాధ్యక్షురాలు, రాష్ట్ర అధ్యక్షులు బిషప్ సంజయ్ ఆనంద్, రాష్ట్ర కో -ఆర్డినేటర్ %+ ఞ% దేవసహాయం, రాష్ట్ర కన్వినర్ బాలస్వామీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. నిరీక్షణరావు, రాష్ట్ర కార్యదర్శి గుర్రాల సత్యానందం, రాష్ట్ర కార్యావర్గ సభ్యులు ఎమ్. వేణుపాల్, జిల్లా అధ్యక్షులు సంగసాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నాసారు.

# డంపింగ్ యార్డ్ పొగతో చస్తున్నాం!

**– గ్రామస్తుల ఆందోళన**



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**


తమ ఇళ్ల పక్కన డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం దాంట్లో వేస్తు న్న చెత్తను ప్రతిరోజు కాల్చడంతో తమకు జ్వరం, వాంతులు, ఇతర రకాల జబ్బులు వస్తున్నాయని ఊపిరి తీసుకోవడం కూడా కష్టం గా మారిందని జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరి ంచాలని కొమ్మినేపల్లి కొండారెడ్డి స్మశాన వాటిక సమీపంలో నివసిస్తు న్న కొత్త కాలనీ ,ఎస్ సి కాలనీ మహిళలు ఆదివారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు కన్నీరు మున్నీరుగా విలపించారు. తమ ఇళ్ల సమీపంలో స్మశాన వాటిక ఏర్పాటు చేశారని దాని పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో డంపింగ్ యార్డ్ చేసి చెత్త పోస్తూ దానికి మంట పెట్టడంతో ఆ పొగ పక్కనే ఉన్న ఊర్లో ఇండ్లలోకి వస్తుందని దీంతో పిల్లలు, ముసలి వాళ్లు ఊపిరి పీల్చుకోలేక నరకయాతన పడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికే గ్రామపంచాయతీ పాత సెక్రటరీ కి ఎన్నోసార్లు విన్నవించామని అయినా ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. కొత్తగా వచ్చిన సెక్రటరీకి కూడా తమ బాధ ను వివరించామని అయినా ఎవరు పట్టించుకున్న దాఖలాలు లేవని అన్నారు. కొత్త సెక్రెటరీ తమ సమస్యను పరిష్కరించాలని లేకుంటే ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మేకల లక్ష్మీనారాయణ, పిట్టల ఉపేందర్, గంట శ్రీనివాస్ ,గొడుగు రమేష్, తురక సతీష్ ,సుశీల, యంద్ర నీలమ్మ, పందుల నాగమణి, సాదినేని రవణ, ఎస్ కే ఆలింబి, గొడుగు చంద్రకళ, కమలమ్మ ,శోభన, నరసమ్మ, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజా విజయోత్సవ సాంస్కృతిక ప్రత్యేక కార్యక్రమం....

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-ఖమ్మం రూరల్ టి.సి.వి. రెడ్డి ఫంక్షన్ హాల్ లో అంతడుపుల నాగరాజు సారథ్యంలో సాయంత్రం 6.00 గంటల నుండి**

**-ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలి**



**ఖమ్మం (సూర్య బ్యూరో):** ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమాలలో భాగంగా నేడు (ఆదివారం) ఖమ్మం రూరల్ నాయుడుపేట చౌరస్తా వద్ద గల టి.సి.వి. రెడ్డి ఫంక్షన్ హాల్ లో సాయంత్రం 6.00 గంటల నుండి అంతడుపుల నాగరాజు బృందంచే ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించ బడుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం 01 డిసెంబర్ 2024

# రైతు పండగ మహా సభకు బయలుదేరిన

-మండలంలోని వివిధ గ్రామాల రైతులు
-రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
-మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లాలో జరిగే రైతు పండగ వేదిక మహాసభకు బయలుదేరేందుకు సిద్ధమైన వాహనాన్ని జెండా ఊపి కదిలించిన నేలకొండపల్లి మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతుల సంక్షేమ ఎమే ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని రైతులు అర్థం చేసుకున్నారని అన్నారు.రైతులు,బడుగు బలహీన వర్గాల సంక్షేమ ఎమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.సభ విజయవంతం చేసేందుకు బయలుదేరిన రైతులని అభినందించారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.




# ఘనంగా రైతు పండుగ సంబరాలు

-సీఎం చిత్రపటానికి పాలాభిషేకం
-పాలాభిషేకంలో పాల్గొన్న ఏ ఎం సి చైర్మన్

**కల్లూరు సూర్య న్యూస్(నవంబర్30):**

తెలంగాణ వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతు పండుగ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని కోర్లగూడెం రైతు వేదికలో రైతు పండుగ సంబరాల కార్యక్రమాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరాజాదేవి, వ్యవసాయ శాఖ అధికారి రూప ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కోర్లగూడెం రైతు వేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులు ఎమ్మెల్యే చిత్రపటాలకు మార్కెట్ చైర్మన్,వ్యవసాయ శాఖ,కాంగ్రెస్ మండల నాయకులు , రైతులు పూలాబీషేకం, పుష్పాభిషేకం చేశారు.అనంతరం మహబూబ్ నగర్ జిల్లా నుంచి ప్రసారమవుతున్న సీఎం రేవంత్ రెడ్డి రైతుల పండుగ కార్యక్రమాన్ని మార్కెట్ చైర్మన్, వ్యవసాయం శాఖ, కాంగ్రెస్ నాయకులు,రైతులతో కలిసి వీక్షించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే పెద ప్రజల, రైతుల పక్షపాతి అని, ప్రకటించిన సంక్షేమ పథకాలతో సంబంధం లేకుండా ప్రజావసరాలకు అనుగుణంగా సంక్షేమ పథకాలను ఏర్పాటు చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్ రావు,మండల కాంగ్రెస్ నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి, ఏనుగు సత్యంబాబు,మట్టా రామకృష్ణ మాజీ ఎంపీటీసీ అంకిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగనబోయిన పుల్లారావు, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆళ్ళకుంట నరసింహ రావు, మాజీ ఎంపీటీసీ జిల్లెల్ల కృష్ణారెడ్డి,తక్కెళ్ళపాటి దుర్గా ప్రసాద్,తాళ్ల వెంకటేశ్వరావు,బైర్ల కాంతారావు,పొన్నూరు వెంకటేశ్వరావు,తోట సుబ్బారావు కార్యకర్తలు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.





# 107.32 శాతం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పూర్తి.....

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, -గ్రామీణ ప్రాంతంలో 108.36 శాతం
-పట్టణ ప్రాంతంలో 104.26 శాతం
-సర్వే చేసిన ఎన్యుమరేటర్ల ఆధ్వర్యంలో డేటా ఎంట్రీ
-సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు వెల్లడించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ఖమ్మం జిల్లాలో శక్రవారంతో సమగ్ర ఇంటి ంటి కుటుంబ సర్వే పూర్త యిందని, జిల్లాలో 107. 32 శాతం సర్వే జరిపినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు .గ్రా మీణ ప్రాంతంలో 3 లక్షల 51 వేల 238 ఇళ్లకు గాను 3 లక్షల 80 వేల 616 ఇళ్లు సర్వే చేసి 108.36 శాతం పూర్తి చేసినట్లు, అలాగే పట్టణ ప్రాంతలో ఒక లక్ష 20 వేల 231 ఇళ్లకు గాను ఒక లక్ష 25 వేల 354 ఇళ్లు సర్వే చేసి 104.26 శాతం సర్వే పూర్తి చేసినట్లు తెలిపారు.ఖమ్మం జిల్లాలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో కలిపి 4 లక్షల 71 వేల 469 హౌస్ లిస్టింగ్ చేసి మొత్తం 5 లక్షల 5 వేల 970 ఇండ్ల సర్వే చేసి 107.32 శాతం సర్వే పూర్తి చేయడం జరిగిందని అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసే ప్రక్రియ జరుగుతున్నట్లు, జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 70 శాతం వరకు వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయడం జరిగిందని అన్నారు. సర్వే చేసిన ఎన్యుమరేటర్ల ఆధ్వర్యంలో డేటా ఎంట్రీ ప్రక్రియ జరుగుతుందని, సర్వే చేసిన ఎన్యుమరేటర్ పక్కన ఉండి ఆ వివరాలను ఆన్ లైన్ లో డేటా ఎంట్రీ ఆపరేటర్ చే నమోదు చేయిస్తున్నారని, ఎటువంటి పొరపాట్లు లేకుండా డేటా ఎంట్రీ ప్రక్రియ జరుగుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.





# సూపర్ జేమ్స్ పిల్లలు సరదాగ కాసేపు..

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

సుపర్ జేమ్స్ స్కూల్ పిల్లలు కార్తీకమాసం సందర్భంగా బొట్లకుంట గ్రామంలో గల మామిడి తోటలో శనివారం ఆట పాట,డ్యాన్స్ లతో సరదాగ కోగడిపారు.స్కూల్ యాజమాన్యం పిల్లలకు అందించే నాణ్యమైన విద్య తో పాటు క్రమశిక్షణ చర్యలు ,పిల్లల పట్ల శ్రద్ధ వహించి మంచి విద్యానందించటం ఆస్కూల్ యొక్క ప్రత్యేకత. పిల్లలతో సరదాగ గడపాలని పిక్నిక్ (వనసమారాదన)కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. ఉపాద్యాయులు,విద్యార్థులు అనే తేడా లేకుండా మామిడి తోటలో సరదాగ గడిపారు.పిల్లలతో కలిసి ఆటలు,పాటలలో మామకమైనారు.ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ కోణతం. ఉమాశంకర్, ఉపాద్యాయులు పాల్గొన్నారు.



# వారం రోజుల్లో రైతు బజార్ పునరుద్ధరణ

-పనులు పరిశీలించిన మేయర్ నీరజ



**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**

ఖమ్మం నగరంలోని 44వ డివిజన్ ప్రాంతంలోని రైతు బజార్ నిర్మాణం పనులను (పాత రైతు బజార్ మరమ్మ త్తులు) కొనసాగుతున్నాయి. నగర మేయర్ పునుకొల్లు నీరజ శనివారం నిర్మాణ పనులను పరిశీలించారు. డిసెంబర్ మొదటి వారం రోజులలో అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారు లకు మేయర్ ఆదేశించారు. వారితోపాటు పార్టీ నాయకులు పాలెపు వెంకటరమణ, వ్యవసాయ శాఖ మార్కెట్ అధికారులు ఉన్నారు.

# వైరాలో"సమగ్ర శిక్ష ఉద్యోగుల" నిరసన

**వైరాసూర్యమేజర్ న్యూస్:-**



వైరా మండలం సమగ్ర శిక్ష ఉద్యోగులు రెండు రోజులు నిరసనలో భాగంగా వైరా ఎం ఈ ఓ ఆఫీసు ముందు నిరసన తెలియజేయడం జరిగింది ప్రస్తుతం ముఖ్యమంత్రి రెగ్యులర్ చేస్తాం అప్పటివరకు మినిమం టైమ్స్ స్కేలు అని హామీ ఇచ్చి వారి మేనిఫెస్టో పొందుపరచడం జరిగింది. వంద రోజుల్లో రెగ్యులర్ చేస్తాం అన్నారు ఆ హామీ వెంటనే నిలబెట్టుకోవాలని కొనసాగించడం జరిగింది. ఈ నిరసనలకు పి ఆర్ టి యు మరియు యుటిఎఫ్ ఎస్టిఎఫ్ ఎస్ టి యు వంటి ప్రధాన సంఘాలు మాకు మద్దతు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో రవి బాబు. యేసు. కృపా. సైదమ్మ అజిత . ప్రేమ లీల. సైదమ్మ. తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులకు సంఘీభావం తెలిపిన:-

## పిఆర్టియు వైరా మండల శాఖ





**వైరా టౌన్ (సూర్య న్యూస్) :-**

తమను రెగ్యులర్ చేయాలని, 010 పద్దు క్రింద జీతాలు చెల్లించాలని కోరుతూ రెండు రోజులుగా నిరసన దీక్ష చేస్తున్న వైరా మండలానికి చెందిన సమగ్ర శిక్ష ఉద్యోగులకు సంఘీభావం తెలిపి వారి న్యాయమైన కోరికను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషిచేస్తామని పిఆర్టియు మండల శాఖ మద్దతు తెలియజేయడం జరిగింది.అనంతరం ప్రభుత్వ ఉద్యోగం సాధించిన తాళ్లూరి రవిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో పిఆర్టియు మహిళా బాధ్యులు నాగబత్తిని.స్వప్న, సరస్వతి రూప జిల్లా కార్యదర్శులు కారుమంచి దయాకర్ రావు, పాటి.రామచంద్రయ్య పిఆర్టియు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెలిశెట్టి నరసింహారావు, వేమిరెడ్డి గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం 01 డిసెంబర్ 2024

# పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించాలి

**-టెలికాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**




**కొత్తగూడెం కలెక్టరేట్ ,సూర్య (మేజర్‌న్యూస్)-** ధరణి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు.జిల్లాలో ధరణి దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక, పీఎం కూసుమ్ పథకం,సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ తదితర అంశాలపై అధికారులతోశనివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో ధరణి మాడుల్స్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో పరిశీలించి క్లియర్ చేయాలన్నారు. అన్ని మాడ్యుల్స్ లో దాఖలైన ధరణి దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా వెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపాలని అన్ని మండల తహసీల్దార్ల ను ఆదేశించారు. ధరణి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు.పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేకంగా కార్యాచరణ రూపొందించుకొని పరిష్కరిం చాల్సిందిగా ఆదేశించారు. అదేవిధంగా పెండింగ్ దరఖాస్తులుఏ కారణములు చేతపరిష్కరిం పబడలేదో తగిన లిఖితపూర్వక సమాచారాన్ని పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటాఎంట్రీ వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించ ారు. అవసరమైన చోట అదనపు కంప్యూటర్లు, అదనపు డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించుకొని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. డేటా ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేసుకొని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఎంపిక యాప్ ద్వారా పరిశీలన చేపట్టాలన్నారు. ఇందిరమ్మ ఇల్లాలు లబ్ధిదారులు ఎంపిక ప్రక్రియను పర్యవేక్షించాల్సిందిగా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్‌కు సూచించారు. పీఎం కుసుమ్ (ప్రధాన్ మంత్రి కిసాన్ ఊర్జా సురక్ష ఏవం ఉత్థాన్ మహాభియాన్) పథకం కింద మహిళా సమాఖ్య ద్వారా1 మెగావాట్ సోలార్ పవర్ ప్లాంట్ స్థాపనకు జిల్లాలోని విద్యుత్ సబ్ స్టేషన్‌కు ఐదు కిలోమీటర్ల పరిధిలో అనువైన ప్రభుత్వ స్థలమును విద్యుత్ శాఖ అధికారులు సమన్వయంతో గుర్తించాలని అధి కారులను ఆదేశించారు.ఇంటిగ్రేటెడ్ పాఠశాలల స్థాపనకు స్థలం గుర్తి ంపు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని కొత్తగూడెం, భద్రా చలం ఆర్డీవోలను ఆదేశించారు.ఈ టెలికాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ డి.వేణ ుగోపాల్, స్థానిక సంస్థల అధినం కలెక్టర్ విద్యాచందన, ఆర్డీవోలు, తాసిల్దారులు, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# సమాజం పట్ల ప్రతి ఒక్కరూ.. భాధ్యతతో పనిచేయాలి

**- పోలీస్ కమిషనర్ సునీల్ దత్**







**ఖమ్మం (సూర్య బ్యూరో):** సమాజం పట్ల ప్రతి ఒక్కరూ.. భాధ్యతతో పనిచేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. ఖమ్మం జిల్లాకు ఎంపికై తొమ్మిది నెలల శిక్షణ పూర్తి చెసుకొని ఖమ్మం కమిషనరేట్ కు రిపోర్ట్ చేసిన159 మంది సివిల్ ,ఏఆర్ ట్రైనీ కానిస్టేబుళ్లతో పోలీస్ కమిషనర్ సమావేశం అయ్యారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జరిగిని ఈ కార్యక్రమంలో పోలీ స్ కమిషనర్ మాట్లాడుతూ ....ద్యవంతులైన మీరందరూ చక్కని నిర్ణయంతో పోలీస్ శాఖ ను ఎంచుకొని సేవ చేసేందుకు పోలీస్ ఉదో ్యగం చేరి తొమ్మిది నెలల కఠోర శిక్షణ పూర్తి చేసుకొని.. విధుల్లో చేరుత ున్న కానిస్టేబుళ్లకు ముందుగా అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. నేరాల నియంత్రణ కోసం ప్రస్తుత పరిస్థితులలో అనేక సవాల్ పోలీసుల ముందు వున్నాయని గతంలో కంటే భిన్నంగా పోలిసింగ్ లో చాల మార్పులు వచ్చాయని అన్నారు. అందుకు అనుగు ణంగా శిక్షణలో తర్ఫీదు పొంది వచ్చిన ట్రైనీ కానిస్టేబుళ్లు సమర్థవంతంగా ఎదుర్కోనేందుకు సిద్ధంగా వుండాలని అన్నారు .ముఖ్యంగా పోలీస్ శాఖలో వృత్తిపరంగా, వ్యక్తిగతంగా కూడా ఎల్లప్పుడూ క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. విధినిర్వహణలో ధైర్యంగా, నీతి నిజాయితీగా వ్యవహరించాలని అన్నారు. శిక్షణ సమయ ంలో అలవర ్చకున్న క్రమ శిక్షణను రాబోయే రోజుల్లో కూడా అనుసరి ంచాలని సూచించారు. అప్పగించిన భాధ్యతలు ఎలాంటి ఆరోపణలు లేకుండా సక్రమంగా సద్వినియోగం చేసుకొవాలని సూచించారు. ప్రధానంగా ప్రజల రక్షణ మన భాధ్యత అని, వారి హక్కులను, ఆత్మగౌరవం భగం కలగకుండా ప్రజా సంబంధాలు మెరుగుపరు చుకోవాలని అన్నారు. నిత్యం పని వత్తిడి, ప్రతికూల పరిస్థితులలో భాధ్యతలు నిర్వహించాల్సి వుంటుంది కాబట్టి ంచి ప్రవర్తనను కలిగి ప్రజలకు సేవలందించాలని సూచించ ారు.శాంతి భద్రతల పరిరక్షణ కోసం నిబద్ధతతో విధులు నిర్వర్తించి పోలీసు శాఖకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని అకాంక్షించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ లా&ఆర్డర్ ప్రసాద్ రావు, ఏసీపీ సాంబరాజు, నర్సయ్య పాల్గొన్నారు.

# పోలీస్ శాఖలో క్రమశిక్షణ,నిజాయితీతో విధులు నిర్వర్తించాలి

**-అంకితభావంతో ప్రజలకు సేవలందించాలి, -జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**



**కొత్తగూడెం బ్యూరో,సూర్య(మేజర్ న్యూస్)-** క్రమశిక్షణ,నిజాయితీతో విధులు నిర్వర్తించి ఉన్నత స్థాయికి చేరాలని, అంకితభావంతో ప్రజలకు సేవలం దించాలని పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురా వాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పేర్కొన్నారు. శని వారం హెడ్ క్వార్టర్స్ లోని కాన్ఫరెన్స్ హాల్లో తొమ్మిది నెలల పాటు బేసిక్ ట్రైనింగ్ ను పూర్తి చేసుకొని జిల్లాలో విధులను నిర్వర్తించడానికి కేటాయించబడిన 78 మంది కానిస్టేబుల్ ఆఫీసర్స్ తో అయన సమావే శమయ్యారు. ఇందులో 28 మంది పురుషులు సివిల్ కానిస్టేబుళ్ళు ,17 మంది మహిళా కానిస్టేబుళ్ళు, 25 మంది పురుషులు ఏఆర్ కానిస్టేబుళ్ళు, 08 మంది మహిళా ఏఆర్ కానిస్టేబుళ్ళు మొత్తం 78 మంది రిపోర్ట్ చేయడం జరిగింది.వారితో సమావేశమైన జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ అంకితభావంతో ప్రజలకు సేవలు అందిస్తూ ప్రజలలో పోలీస్ శాఖపై మరింత నమ్మకాన్ని పెంపొందించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ కొత్త క్రిమినల్ చట్టాలపై అవగాహన పెంచుకొని సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని సూచిం చారు. మానసికంగా,శారీరకంగా దృఢంగా ఉంటూ,ఉన్నతాధికారుల ఆదేశాలను పాటిస్తూ బాధ్యతగా తమకు కేటాయించిన విధులను నిర్వర్తించాలని తెలిపారు. విధులు పరంగా ఎలా ంటి సమస్యలు తలెత్తిన వెంటనే ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. నీతి,నిజాయితీతో పనిచేసే వారికి పోలీస్ శాఖలో ఎల్లప్పుడూ ప్రత్యేక గుర్తింపు ఉంటుందని అన్నారు. కష్టపడి సాధించిన ఉద్యోగంలో తమకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకొని ఉన్నత స్థాయికి చేరాలని తెలియజేసారు.ప్రస్తుతం పోలీస్ శాఖలో వినియోగిస్తున్న సాంకేతికతపై అవగాహన పెంచుకుని దానికనుణంగా పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ,అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.




# బాల్య స్నేహితుని కుటుంబానికి చేయూత



**వైరా టౌన్( సూర్యన్యూస్):- నవంబర్ 30** తనతో పాటు కలిసి చదువు కున్న చిన్ననాటి మిత్రుడు అకాల మరణంతో అతని కుటుంబానికి స్నేహితులు అండగా నిలిచారు.మండల పరిధిలోని వల్లాపురం గ్రామానికి చెందిన కటికుల చిరంజీవి గత పది రోజుల క్రితం కొనిజర్ల మండలం పల్లిపాడు వద్ద రోడ్డుప్రమాదంలో మృతి చెందాడు.దీంతో అతని కుటుంబం ఇంటి పెద్ద దిక్కును కోల్పోయింది.అతనికి భార్య కుమారుడు కుమార్తె ఉన్నారు. ఈ నేపథ్యంలో విషయం తెలుసుకున్న 1997-2000 బ్యాచ్ లకు చెందిన చిన్ననాటి విద్యార్థులు మరణించిన స్నేహితుడు కుటుంబానికి తమ వంతుగా చేయూతనందించాలని నిర్ణయించుకున్నారు.దీంతో వారంతా తోచిన రీతిలో ఆర్థిక సహాయం అందించారు. శనివారం మిత్రుని కుటుంబాన్ని పరామర్శించి సేకరించిన 7200 నగదు,25 కేజీల బియ్యాన్ని భార్యకు అందజేశారు.ఈ సందర్భంగా చిన్ననాటి మిత్రుని కోల్పోవటం బాధాకరంగా ఉందని సంతాపం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ అంటేనే పెద ప్రజల, రైతుల పక్షపాతి

**-ఘనంగా రైతు పండుగ .**
**-సంవత్సరంలోనే 55 వేల కోట్లకు పైగా రైతుల కోసం ఖర్చుపెట్టిది కాంగ్రెస్ ప్రభుత్వ మే .**
**-ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర నాయకులు దయానంద్ విజయకుమార్.**





**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** తెలంగాణ వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతు పండుగ కార్యక్రమంలో భాగం గా శనివారం సత్తుపల్లి పట్టణ ంలోని కొత్తూరు గ్రామంలోని రైతు వేదికలో రైతుల పండుగ కార్యక్రమాన్ని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కొత్తూరు రైతు వేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డి,మంత్రుల చిత్రపటాలకు ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ , వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఆనంద్ బాబు, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి ,రైతులు పూలాబీషేకం చేశారు.అనంతరం మహబూబ్ నగర్ జిల్లా నుంచి ప్రసారమవుతున్న సీఎం రేవంత్ రెడ్డి రైతుల పండుగ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రాగమయి దయానంద్ రైతులతో కలిసి వీక్షించి టపాసులు కాల్చి, మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ ప్రజలంతా మంచి నిర్ణయం తీసుకొని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారని ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఒక్క సంవత్సరంలోనే 55 వేల కోట్లకు పైగా రైతుల కోసం ఖర్చుపెట్టిన ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. రైతులు ను పట్టించుకోవటం చేతగాని బిజెపి, బీఆర్ఎస్ ప్రభుత్వాలుకు ఎన్నికలు వచ్చాయంటే రైతులు గుర్తుకొస్తారు అన్నారు. పట్టుమని లక్ష రూపాయలు రుణమాఫీ చేయటం చేతగాని బిఆర్ఎస్ వాళ్లకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు లేదన్నారు. అనంతరం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ దయానంద్ మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే పెద ప్రజల, రైతుల పక్షపాతి అని, ప్రకటించిన సంక్షేమ పథకాలతో సంబంధం లేకుండా ప్రజల అవసరాలకు అనుగుణంగా సంక్షేమ పథకాలను ఏర్పాటు చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సత్తుపల్లి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి , కౌన్సిలర్లు, పట్టణ మరియు మండల కాంగ్రెస్ నాయకులు,గ్రామ నాయకులు,కార్యకర్తలు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# మల్లె బోయిన రేణుబాబుకు డాక్టరేట్

### -అభినందించిన గ్రామ ప్రజలు,పెద్దలు నాయకులు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని బైరవునిపల్లి గ్రామానికి చెందిన మల్లెబోయిన రేణుబాబు పీహెచ్‌డి డాక్టరేట్ ను సాధించారు. ఏపీ లోని కర్నూలు లోని రాయలసీమ యూనివర్సిటీ లో పీహెచ్‌డి ను పూర్తి చేశారు.వేవ్స్ లెట్ బ్యాండ్ డికంపోజిషన్ ను ఉపయోగించి అవకలన పరిణామం మరియు అడాప్టివ్ డ్రెఫోల్డింగ్ ఆధారంగా సమర్థవంతమైన హైబ్రిడ్ మల్టీస్పెక్ట్రల్ ఇమేజ్ కంప్రెషన్ లో అనే అంశం పై ఆయన చేసిన పరిశోధనకు పీహెచ్‌డి ప్రధానం చేశారు. ఆయన కు గైడ్ గా ఆర్.జీ.యం. ఇంజనీరింగ్ కాలేజీ ప్రొఫెసర్ డాక్టర్.డి.సత్యనారాయణ వ్యవహరించారు. రేణుబాబు ప్రస్తుతం హైదరాబాద్ లోని టీకేఆర్ ఇంజనీరింగ్ కాలేజీ లో అసోసియేట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్నారు.డాక్టరేట్ పొందిన సందర్భంగా గ్రామస్తులు పలువురు అభినందించారు.



# మాలల సింహ గర్జనకు తరలి రావాలి

### -మాలల ఐక్యతను చాటి చెప్పాలి

### -ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఖమ్మం జిల్లా కో కన్వీనర్ పేరం మల్లయ్య

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**



నవంబర్ 30 ఖమ్మం నగరం ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో డిసెంబర్ 1న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో నిర్వ హించనున్న మాలల సింహగర్జన సభకు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఖమ్మం జిల్లా కో కన్వీనర్ పేరం మల్లయ్య పిలుపునిచ్చారు ఈ మేరకు శనివారం ఆయన ఖమ్మం నగరంలోని ఎన్ఎస్ టి రోడ్డులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేయడానికి వీల్లేదని రాజ్యాంగంలో ఆర్టికల్ 341 చెబుతుండగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ విరుద్ధంగా ఎస్సీ వర్గీకరణ చేసి ఎస్సీలను రాజ్యాధికారానికి శాశ్వతంగా దూరం చేసేందుకు కుట్రలు పన్నుతున్నాయని అన్నారు ఎస్సీ వర్గీ కరణ వల్ల మాలల అస్తిత్వానికి భంగం కలుగుతుందన్నారు భవిష్యత్ తరాల కోసం మాల లంతా ఐక్యంగా ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఉద్యమబాట పట్టాలని పిలుపు నిచ్చారు లేనిపక్షంలో భవిష్యత్ తరాల మాల కుటుంబాలు రోడ్డున పడతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మాలల సింహగర్జన సభకు ప్రతి మాల కుటుంబం నుంచి ఇంటికి ఇద్దరు చొప్పున ఉప్పెనలా తరలి వచ్చి రాష్ట్రంలో మాలలు తక్కువ లేరన్న నగ్నసత్యాన్ని ప్రపంచానికి చాటాలని పిలుపు నిచ్చారు తన స్వార్థ ప్రయోజ నాల కోసం మంద కృష్ణ మను వాదులకు మాదిగ జాతిని తాకట్టు పెట్టారని ధ్వజ మెత్తారు ఎస్సీలు భవిష్యత్లో ఇంకెప్పుడూ రాజ్యాధికారంలోకి రాకుండా మాల మాదిగల మధ్య చిచ్చు పెట్టారని ఆరోపించారు డిసెంబర్ 1న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే మాలల సింహగర్జన సభలో తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు మండ లాలతో పాటు ప్రతి గ్రామం ప్రతిపల్లె పంచాయితీ నుండి ప్రతి కుటుంబంలో ఇద్దరు చొప్పున తరలివచ్చి మాలల శక్తిని ప్రదర్శించా లని మాల కుల బాంధవులకు విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా అష్టలక్ష్మి వైభవ దీపిక ఉత్సవాలు









**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం నగరంలో గాంధీచౌక్ శ్రీ వినాయక టెంపుల్ మండపంలో అష్టలక్ష్మి వైభవ దీపిక దశాబ్ది ఉత్సవాలు ఘనంగా జరిగాయి . లోక కళ్యాణార్థం విశ్వరూప దర్శనం కార్యక్రమం నిర్వహించారు. పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం అసెంబ్లీ ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు , 3 టౌన్ ఏరియా కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు . విష్ణు సహస్రనామం ,వెంకటేశ్వర గానామృతం , సౌందర్యలహరి తదితర కార్యక్రమాలు జరిగాయి . పేదలకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ జరిగింది . ఈ కార్యక్రమంలో పాల్గొన్న తిలక్ ను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం వేద పండితులు రఘునాథచార్యులు , భరద్వాజ లు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో బిజ్జల దుర్గ , గెల్ల కృష్ణవేణి , కొండుమూరి రాజేశ్వరి , పెనుగొండ జయ , మేళ్లచెరువు శ్రావణి , పైడిమర్రి దేవసేన , లలిత , శశికళ తదితరులు పాల్గొన్నారు .

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న..ఏఎంసీ చైర్మన్ భాగం

**కల్లూరు సూర్య న్యూస్(నవంబర్30)**



కల్లూరు కాశ్మీర మహాదేవ క్షేత్రం కల్లూరు అప్పయ్య స్వామి ఆలయ ప్రాంగణంలో శనివారం నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అధితిగా హాజరై జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్ రావు తో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ చౌదరి. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్తీక మాసం లో ఆలయ కమిటీ వారు భక్తులకు అన్నదానం చేయటం ఆ అన్నదాన కార్యక్రమం లో నేను పాల్గొనటం సంతోషంగా ఉందని ఆ శివయ్య ఆస్సిసులు మండల ప్రజలు వెల్లవేళ్ళలా ఉండాలని ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ప్రసాద్, చైర్మన్ మాడిశెట్టి వెంకటేష్,ఆలయ అర్చకులు సురేష్ శర్మ, ఏఎంసీ డైరెక్టర్లు లింగనబోయిన పుల్లారావు,దొడ్డపునేని శ్రీనివాసరావు,మండల నాయక ులు భాగం ప్రభాకర్ చౌదరి,కత్తి కృష్ణారెడ్డి, తక్కెళ్ళపాటి దుర్గాప్రసాద్, శ్రీనివాసరావు,మట్టా రామకృష్ణ గౌడ్,నల్లగట్ల పుల్లయ్య,అప్పయ్య స్వామి భక్త బృందం కల్లూరు మండల పట్టణ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# అమెరికాలో కాల్పుల్లో ఖమ్మం జిల్లా విద్యార్థి మృతి పట్ల ఎంపీ సంతాపం

### – సాయి తేజ కుటుంబ సభ్యులకు ఫోన్లో పరామర్శ

### -ముఖ్యమంత్రికి లేఖ, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖతో వాకబు చేసిన లోక్ సభ సభ్యులు రఘురాం రెడ్డి

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



అమెరికాలో తుపాకీ తూటాలకు ఖమ్మం జిల్లా విద్యార్థి బలి అవడం పట్ల ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఖమ్మం అర్బన్ మండలం రామన్నపేటకు చెందిన నూకారపు కోటేశ్వరరావు కుమారుడైన నూకారపు సాయి తేజ.. భారత కాలమాన ప్రకారం శనివారం తెల్లవారుజామున దుండగుల కాల్పుల్లో మృతి చెందిన దుర్ఘటన తెలుసుకొని తీవ్ర సంతాపం ప్రకటించారు. నగరంలోని రాపర్తి నగర్ లో నివాసం ఉంటున్న మృతుడి కుటుంబ సభ్యులను ఫోన్లో పరామర్శించారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ ద్వారా ఫోన్లో విద్యార్థి తండ్రి నూకారపు కోటేశ్వర రావు తో ఎంపీ మాట్లాడి.. వివరాలు తెలుసుకున్నారు. ఎంఎస్ చదివేందుకు నాలుగు నెలల కిందటే అమెరికా వెళ్లాడని.. ఇప్పుడు ఇంతటి ఘోరం జరిగిందని అతను కన్నీరు మున్నీరవగా.. ధైర్యంగా ఉండాలంటూ ఎంపీ ఓదార్చారు. మృతుడి కుటుంబ సభ్యులందరికీ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అమెరికాలో ఉన్న సాయి తేజ మృతదేహాన్ని మన దేశానికి త్వరగా రప్పించేందుకు.. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని లోక్ సభ సభ్యులు రఘురా%శీ% రెడ్డి అభయమిచ్చారు. అలాగే విదేశీ మంత్రిత్వ శాఖతో కూడా మాట్లాడినట్లు ఎంపీ తెలిపారు.

# విలేఖరులపై రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు

**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**

నారి విజయలక్ష్మి రోటరీ నగర్ ఖమ్మం డిప్యూటీ డైరెక్టర్ ట్రైబల్ వెల్ఫేర్, ఐడిఓసి ఆఫీస్, ఖమ్మం అను ఆమె శనివారం పోలీస్ స్టేషన్ వచ్చి శనివారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో తన కార్యాలయంలో తాను విధులు లను నిర్వహిస్తుండగా వెంకటేశ్వర్లు మరియు అతనితో పాటు మరొక వ్యక్తి వచ్చి తాము ఆదాబ్ ఇండియా మరియు ఎన్6 న్యూస్ పత్రికా విలేకరులమని చెప్పి పర్సనల్గా తనతో మాట్లాడాలి అని చెప్పి తమ పత్రిక నందు యాడ్ ఇవ్వవలసిందిగా కోరి పదివేల రూపాయలను డిమాండ్ చేసినారని దానికి ఆమె అంగీకరించకపోవడంతో ఆమెతో వాగ్వాదానికి దిగి అసభ్యకరంగా ప్రవర్తించి తన విధులకు ఆటంకం కలిగించినారని ఫిర్యాదు రాగా ఆదాబ్ ఇండియా పత్రిక విలేకరి మరియు ఎన్ 6 పత్రిక విలేఖరి ల మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు రఘునాథపాలెం ఇన్స్పెక్టర్ మహ్మద్ ఉస్మాన్ షరీఫ్ తెలిపారు.

# ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య



**అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)-** మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య ఆధ్వర్యంలో నెల్లిపాక సొసైటీ చైర్మన్ తుక్కని మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన జరిగినటువంటి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం నిండిన సందర్భంగా డిసెంబర్ 3న అశ్వాపురం మండలంలో నిర్వహించే ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు విచ్చేయనున్నారని తెలిపారు.ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి హాజరైన 24 పంచాయతీల ముఖ్య నాయకులకు,ఇందిరమ్మ కమిటీ సభ్యులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ గాదే వెంకటరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బేతం రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు,కొండబత్తుల ఉపెందర్, భూరెడ్డి వెంకట్ రెడ్డి, బానోత్ సదర్ లాల్,జానాపాటి నాగేశ్వరరావు,,లక్ష్మణ చారి,భూతం వెంకన్న, తోట సత్యనారాయణ,ఎక్కటి సత్యనారాయణ రెడ్డి, తెల్లం వీరభద్రం,బొల్లినేని సురేష్, కిలారి శేషగిరి, మేకల అంజిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్‌ను తనిఖీ చేసిన ఎంపీడీవో



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మండల కేంద్రాల్లోని జ్యోతిబాపూలే హాస్టల్ ను శనివారం మండల అభివృద్ధి అధికారి గడదాసు రవీంద్రరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల కేంద్రంలోని జ్యోతిబాపూలే పాఠశాలను విద్యార్థులకు అందజేస్తున్న భోజనం నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం క్వాలిటీతో కూడిన భోజనం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులకు, వంట చేసే నిర్వహకులకు సూచించారు. భోజన విషయంలో ఎలాంటి ఘటనలు చోటుచేసుకున్నా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం రైస్ బ్యాగు లను పరిశీలించి బియ్యం నాణ్యతను, ఆహారం, టాయిలెట్స్ లను, పాఠశాలలో పలు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ గణేష్ గాంధీ, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన పంప్ఆపరేటర్ మోదు బన్నీ

### ఘనంగా సన్మానించిన ఐఎన్‌టియుసి నాయకులు, ఉద్యోగులు



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) -** సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్లో పంప్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న మూదు బన్సీ శనివారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా రుద్రంపూర్ సివిల్ ఆఫీసులో అచ్యుతరామయ్య సివిల్ఎస్ఈ రాజారాం డివైఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పదవీ విరమణ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోదు బన్సీ తన ఉద్యోగ జీవితంలో అందరితో కలిసి మెలిసి తాను సర్వీసును పూర్తి చేసుకోవడం జరిగిందని, అందరితో ఎంతో వినమ్రంగా ఉండే మనిషిగా మృదుస్వభావిగా తన ఉద్యోగ ధర్మాన్ని పాటిస్తూ తన యొక్క పూర్తికాల సర్వీసును కొనసాగించడం ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ సివిల్ ఫిట్ సెక్రటరీ శనిగరపు కుమార్‌స్వామి , గుబ్బల భాస్కర్, పంప్ఆపరేటర్లు శ్రీహింపాష, రామ్‌శంకర్, రతన్లాల్, వాల్ ఆపరేటర్లు జగదీశ్వర్, అప్పారావు, రమేష్, కొమురయ్య, ప్రదీప్, భానుకమల్, లెనిన్ బాబు, లక్ష్మీనారాయణ, మున్ని, రాజేంద్ర, నాగేశ్వరరావు, యాకయ్య, రఫీ, ఇబ్రహీం, క్రాంతి, నాయకులు, డిఎల్ఆర్ కార్మికులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని

### ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు వేల్పుల మల్లిఖార్జున్ డిమాండ్




**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)-** భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కుంటున్న సమస్యలను పరిష్కరించాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు వేల్పుల మల్లిఖార్జున్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మధ్యానం స్థానిక సిపిఐ పార్టీ ఆఫీస్ కార్యాలయంలో జరిగిన పట్టణ ఏఐటీయూసీ ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుడారు. పోరాడి సాధించుకున్న భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ను కార్పొరేట్ బహుళ జాతి ఇన్సూరెన్స్ కంపెనీలకు ధారాదత్తం చేయాలని చేస్తున్న ప్రయత్నాలను పోరాటాల ద్వారా తిప్పి కొడతామని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 30 లక్షల మంది భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ఇప్పుడు అమలు చేస్తున్న పథకాలను కాపాడుకుంటూ మరిన్ని సంక్షేమ పథకాలను సాధించటానికి నిర్మాణ కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన కోరారు. ప్రైవేటీకరణ ప్రయత్నాలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం గత 3 నెలలుగా సంక్షేమ బోర్డు పథకాలకు ధరఖాస్తు చేయనీయకుండ మీసేవ పోర్టల్ ఆన్‌లైన్ బంద్ చేసి కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ వ్యాప్తంగా ఉన్న భావన నిర్మాణ కార్మికులను ఏకం చేసి పోరాటాలకు సిద్ధం చేసేందుకు డిసెంబర్ 4,5 తేదీలలో పాల్వంచ నందు జరిగే భవన నిర్మాణ కార్మికుల రాజకీయ సైద్ధాంతిక శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గన్నిన రామకృష్ణ, ఏఐటీయూసీ నాయకులు జలాల్, దోమల అనిల్, అబ్బాస్, జక్కం బలరాం, ఎస్ కె రిజ్వానా, విజయ్ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు పండుగ సంబరాల్లో పాల్గొన్న రైతులు



**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)-** మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ప్రజా పాలన- ప్రజా విజయోత్సవాల్లో భాగంగా తెలంగాణ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శనివారం రైతు పండుగ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా, అమిస్తాపూర్ లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు పండుగ మహాసభను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు వేదిక భవనంలో అధికారులు, రైతులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు చిన్నంశెట్టి సత్యనారాయణ, మండల వ్యవసాయ అధికారులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలు బంద్ విజయవంతం



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)-** ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకానికి మెను చార్జీలు పెంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రామ్ చరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ప్రభుత్వ పాఠశాలల బంద్ లో భాగంగా శనివారం మండల పరిధిలోని ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో పాల్వంచ మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు బంద్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చరణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ గురుకులు, కేజీబీవీ, ప్రభుత్వ పాఠశాలలో నాసిరకం మధ్యాహ్న భోజనం వల్ల ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు పిట్టలా రాలిపోతుంటే ప్రభుత్వానికి కనికరం లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. నాణ్యత లేని భోజనం వల్ల విద్యార్థులు అవస్థలు పడుతున్న అధికారులు చూసి చూడనట్లు గా వ్యవహరించడం సరైంది కాదని, పాఠశాలలలో పౌష్టికాహారం ప్రభుత్వం అందించకపోవడంతో విద్యార్థులకు రక్తహీనత లోపం ఏర్పడుతుందని విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్న నేటికీ రాష్ట్రంలో ముఖ్యమైన శాఖ విద్యాశాఖ అటువంటి విద్యాశాఖకు నేటికీ విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం సరైంది కాదని వెంటనే విద్యాశాఖ మంత్రిని కేటాయించి విద్యాశాఖ పై రివ్యూ జరిపి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పాఠశాలలకు నిధులు కేటాయించి ప్రభుత్వ స్కూళ్లను అభివృద్ధి పరచాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఎడల భవిష్యత్తులో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయి,లిఖిత, గౌతమ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు జరిగే వ్యాసరచన పోటీలు రద్దు చేయాలి

### టిఎస్ పిఆర్‌టియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు, రవి



**చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) -** ప్రభుత్వ కార్యక్రమం పేరుతో ఆదివారం రోజున వ్యాసరచన పోటీలు నిర్వహించాలని విద్యాశాఖ అధికారులు ఆదేశాలు జారీచేయడాన్ని ఖండిస్తున్నామని టిఎస్‌పిఆర్‌టియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి డి.వెంకటేశ్వరరావు, బి.రవిలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోఎంపిక చేసిన కొన్ని పాఠశాలలలో "పునరుత్పాదక ఇంధన వనరులు "అనే అంశంపై రేపు ఆదివారం రోజున వ్యాస రచన పోటీలు నిర్వహించాలని ఆదేశించడాన్ని పిఆర్‌టియు జిల్లాశాఖ ఖండిస్తుందన్నారు.ఈ అంశంపై గురువారం రోజున పాఠశాలల స్థాయిలో ,మండల పరిధిలో పోటీలుటి నిర్వహించి తదుపరి జిల్లాకు ఎంపిక చేసినారు.మరల అదే అంశంపై మండలానికి ఒక్కో పాఠశాలను ఎంపిక చేసి పోటీలు నిర్వహించాలని ఆదేశించడం అవివేకమన్నారు. ఈ విషయంపై విద్యాశాఖ అధికారులు పునరాలోచించి రేపటి వ్యాసరచన కార్యక్రమాన్ని రద్దు చేయగలరని కోరారు.

# శిక్షణ మెరుగైన వృత్తి నైపుణ్యంతో విధులు నిర్వహించేందుకు అవసరం





## ముగిసిన 78వయ బ్యాచ్ సెక్యూరిటీగార్డుల శిక్షణా

## జనరల్ మేనేజర్ (సెక్యూరిటీ) లక్ష్మినారాయణ

**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) –** శిక్షణ అనేది ప్రతి సెక్యూరిటీ సిబ్బంది మెరుగైన వృత్తి నైపుణ్యంతో విధులు నిర్వహించేందుకు అవసరమని జనరల్ మేనేజర్ (సెక్యూరిటీ) సి. హెచ్. లక్ష్మినారాయణ అన్నారు. ఈ నెల 18 న ప్రారంభమైన 78వ బ్యాచ్ సెక్యూరిటీ గార్డుల పున:శ్చరణ శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమము యస్ అండ్ పిసి ట్రైనింగ్ సెంటర్, కార్పోరేట్‌లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా ట్రైనింగ్ ఇన్ స్పెక్టర్ కె.సత్యనారాయణ, వందన సమర్పణ గావించారు. ఏరియాలలో శిక్షణపై కొంత విముఖత చూపడం వలన ట్రైనింగ్ హాజరు శాతం పడిపోతున్నదని, శిక్షణ ద్వారా సెక్యూరిటీ విభాగములో రూపొందుతున్న నూతన అంశాలను తెలుసుకొని, సమర్ధవంతంగా తమ విధి నిర్వహణ చేయుటకు ఈ శిక్షణ కార్యక్రమాలు దోహదం చేస్తాయని, అన్ని గనులు, ఓపెన్ కాస్టులు, డిపార్టుమెంట్లపై ముందు వరసలో ఉండి విధులు నిర్వహిస్తున్నామని, ఏరియాలలో సెక్యూరిటీ సిబ్బంది అందరూ సమిష్టిగా కాలనీలలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరికీ ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారని, మంచి ఆరోగ్యంగా ఉన్నపుడే మన విధులు సమర్ధవంతంగా నిర్వహించగలమని, కావున, రోజు శారీరక శ్రమ చేస్తూ మంచి ఆహార నియమాలు పాటిస్తూ అందరూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. ట్రైనింగ్ లో నేర్చుకున్న అంశాలను పాటిస్తూ, మంచి క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ, మంచి పేరు తెచ్చుకోవాలని, ఆధునిక విజ్ఞానాన్ని పునికి పుచ్చుకుని అన్ని డిపార్టుమెంట్లు, గనులపైన ఆక్సెస్ కంట్రోల్ (రాకపోకల నిర్వహణ) కఠినంగా నిర్వహిస్తూ, సింగరేణి ఆస్థులను, స్థలాలను, కాపాడాలని ఆదేశించారు. అనంతరం ఉత్తమ ట్రైనీలుగా ఎంపిక కాబడిన జి.రమేశ్, కె.శ్రీనివాసరావు, జె.రాజేంద్ర కుమార్‌లకు బహుమతులను అందజేశారు. 78 వ బ్యాచ్ రిఫ్రెషర్ సెక్యూరిటీ తరపున శ్రీ జ్యోతి అనాథ వృద్ధుల శరణాలయ నిర్వాహకులకు నిత్యవసరాలను అందజేశారు. ట్రైనింగ్ అధికారి యం.డి.జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ రెండు వారాల శిక్షణా కాలంలో పి.టి., డ్రిల్, సెక్యూరిటీ ఆపరేషన్స్ పై అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీచే తరగతులు నిర్వహించడం జరిగినదని, మారుతున్న కాలాన్ని బట్టి సెక్యూరిటీ సిబ్బందికి యస్ అండ్ పిసి ట్రైనింగ్ సెంటర్ ద్వారా ఆధునిక విజ్ఞానాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ఫిజికల్ సెక్యూరిటీ విధానాలు, ఇండియన్ పీనల్ కోడ్, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్, పారిశ్రామిక చట్టాలు, వ్యక్తిగత రక్షణ హక్కు, నూతన సాంకేతిక ఆక్సెస్ కంట్రోల్ విధానాలు, వెహికిల్ ట్రాకింగ్ సిస్టం, కోల్ గ్రేడ్ ల గురించి పూర్తి అవగాహన కల్పించడం జరిగినదని తెలియజేశారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల హక్కులకై పోరాటాలకు సిద్ధంకండి

## పిఎస్‌సిడబ్ల్యూ రీజియన్

## అధ్యక్షుడు పెద్దబోయిన సతీష్



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) –** కార్మికులకు సమాన పనికి సమాన వేతనాలు అమలు చేయాలని, సింగరేణిలో ఖాళీగా ఉన్న క్వార్టర్స్‌ను కార్మికుల కేటాయించాలని, జీవో నెంబర్ 22ను గజిట్ చేసి అమలు చేయాలని, పిఎస్‌సిడబ్ల్యూ రీజియన్ అధ్యక్షుడు పెద్దబోయిన సతీష్ డిమాండ్ చేశారు. శనివారం ప్రగతిశీలా సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో దశల వారి ఆందోళనలో భాగంగా బంగ్లోజులో కరపత్రలతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ పాల్గొని మాట్లాడుతూ సింగరేణి సంస్థలో సుమారుగా గత 20 సంవత్సరాలు పైగా 30 వేల మంది వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్నారని వీరికి కనీస వేతనాలు అందడం లేదన్నారు. నిన్న జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో గుర్తింపు సంఘం యాజమాన్య మధ్య జరిగిన చర్చల్లో కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై చర్చించకపోవడం దారుణమని గుర్తింపు సంఘం ఏఐటియుసి మేము కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై మాట్లాడుతున్నామని మాది గుర్తింపు సంఘమని చెప్తున్నారు కానీ నిన్న జరిగిన సమావేశంలో వారు మాట్లాడకపోవడం కార్మికులను మోసం చేసినట్లేనని వారన్నారు. ధరలు పెరుగుతున్నతరుణంలో వీరి వేతనాలు మాత్రం పెరగటం లేదని కార్మికులవేతనాలు పెంచుటకు గత ప్రభుత్వాలు మొండిగా వ్యవహరించాలన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వం కూడా చొరవ చూపటం లేదని వీరు పట్ల వివక్షత చూపుతున్నారన్నారు. ఎంతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశతో ఎదురుచూసిన కార్మికుల పట్ల గత టిఆర్ఎస్ ప్రభుత్వం చాలా మొండిగా వ్యవహరించి అసెంబ్లీలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ అసలు సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులే లేరని సభలో అబద్ధాలు మాట్లాడారని వారికి గత సంవత్సరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కోల్బెల్టు ప్రాంతంలో ఉన్న వారి ఎమ్మెల్యేలను ఓడించి కాంగ్రెస్ ఎమ్మెల్యేలను గెలిపించుటకు వీరి శ్రమ వీరు ఓటు దాగి ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన మాట ప్రకారం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచుటకు తక్షణమే చర్యలు తీసుకోవాలని వారికి ఒకటో కేటగిరి వేతనం లేదా జీవో నెంబర్ 22 గజట్ చేసి వేతనాలు పెంచే విధంగా చొరవ చూపాలని సింగరేణి యాజమాన్యానికి సర్కులర్ జారీ చేయాలన్నారు. ప్రతి నెల కార్మికులకు ఏడో తారీఖు లోపు జీతాలు చెల్లించాలని అన్నారు. ఇంకా సింగరేణిలో తోటమాలి. సులబ్. రైల్వే. సోలార్ తదితర రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస హక్కులు సిఎంపీఎఫ్. హాస్పిటల్ సౌకర్యం. సౌకర్యాలు ఏమీ అమలు చేయడం లేదని వారికి తక్షణమే అమలు చేసే విధంగా సింగరేణి యాజమాన్యం తగిన చర్యలు తీసుకోవాలని సందర్భంగా వాళ్ళ డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థలో పనిచేస్తున్న పర్మనెంట్ కార్మికులతో పాటు సమానంగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల పట్ల సింగరేణి యాజమాన్యం సవతి తల్లి ప్రేమ చూపించకుండా వారి హక్కులు అమలు చేయుటకు కృషి చేయాలని కార్మికులకు పని ఒత్తిడి తగ్గించాలని కార్మికుల పట్ల చిన్నచూపు తగ్గదని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్చి నాలుగు లేబర్ కోడ్ గా విభజించడాని తక్షణమే విరమించుకోవాలని సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంట్ నాయకులు నాగమ్మ, శంకర్, సురేష్, రంజిత్, తార, భాగ్యలక్ష్మి, రోజా, శారద, మల్లేష్, ఉమేష్, మనమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులను గౌరవించండి

## మీకు ఇచ్చిన దాంట్లో వారికి సహాయం చేయండి

## జమాతే ఇస్లామి హింద్ మహిళ అధ్యక్షురాలు నస్రా



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) –** వృద్ధులను గౌరవించాలని, మనకు ఇచ్చిన దాంట్లో వారికి సహాయం చేయాలని జమాతే ఇస్లామి హింద్ రామవరం శాఖ మహిళ అధ్యక్షురాలు నస్రా పిలుపునిచ్చారు. శనివారం జమాతే ఇస్లామి ఆధ్వర్యంలో కొత్త గూడెం పట్టణంలోని హెడ్ ఆఫీస్ వద్ద గల వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుప్పట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మీ ఆయువు, ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం ముసలి తల్లి సేవలో ఉన్నాయని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారన్నారు. అలాంటి వృద్ధులు సేవ చేస్తున్న నిర్వాహకులను అభినందించారు. ధనవంతులు ఇలాంటి వృద్ధాశ్రాలకు చేయుతను ఇవ్వాలని కోరారు. జమాతే ఇస్లామి హింద్ తమ సహాయ సహకారాలు అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పర్వీన్ సుల్తానా, షాహెదా, షమీం, తదితరులు పాల్గొన్నారు.

# బసవతారక కాలనీలో అయ్యప్ప పడిపూజ



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని బసవ తారక్ కాలనీ హనుమాన్ ఆలయంలో అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. జరుపుల వెంకటేశ్వర్లు గురు స్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉత్సవ విగ్రహానికి పూలభిషేకం వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చి భజనలు చేసి అయ్యప్ప, సాయిబాబా భవాని అయ్యప్ప పడి పూజలో దివ్యాంగు కళాకారుడి పాటలతో భక్తులు తరించారు. అయ్యప్ప స్వామి భజనతో బసవతార కాలనీ విధులు హోరెత్తాయి. జర్నలిస్ట్ కలిస్ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేసారు. స్వామి వారి ఆశీస్సులు ఉండాలని గురుస్వామి భక్తులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాపోలా ఆనంద్, ఆకుల హరికృష్ణ, రాపోలు శ్రీశై,లం , భక్తులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సోదరుని మృతి పట్ల సంతాపం తెలిపిన కొత్వాల



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సోదరుడు వాల్యా నాయక్ ఇటీవల మరణించారు. కొత్తగూడెం లక్ష్మీదేవిపల్లి మండలం ఎదురుగడ్డలో ఎమ్మెల్యే స్వగృహంలో డిసిఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు ఆయనను కలిసి, ఆయన సోదరుని మృతి పట్ల సంతాపం తెలిపారు. వాల్యా నాయక్ కుమారుడు, జిల్లా సర్పంచ్ సంఘం మాజీ అధ్యక్షులు మాలోత్ బలరాం ను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వరరావు, మాలోత్ కోటి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే సామాజిక ప్రగతి

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి




**చుంచుపల్లి సూర్య (మేజర్‌న్యూస్) –** ప్రతి ఒక్కరు జీవితంలో ముందుకు సాగి విజయం సాధించాలంటే మెరుగైన విద్యా అవసరమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి అన్నారు. శనివారం రుద్రంపూర్ గవర్నమెంట్ హై స్కూల్‌లో జరిగిన న్యాయ అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యా ఆత్మ విశ్వాసాన్ని పెంచుతుందని చదువుతోనే సామాజిక ప్రగతి సాధ్యపడుతుందని అన్నారు. అసమానతలను విడనాడి అన్ని వర్గాల వారికి విద్యా, ఉద్యోగ, తదితర రంగాలలో మెరుగైన అవకాశాలు కల్పించడం ద్వారా సామాజిక ప్రగతి సాధ్యపడుతుందని అన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పాఠశాల నుండి చెకుముకి మరియు ఇతర అంశాలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఈ సందర్భంగా న్యాయమూర్తి అభినందించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, పాఠశాల హెడ్‌మాస్టర్ బాలాజీ, టూటౌన్ ఎస్ఐ షాహీనా, అసిస్టెంట్ కౌన్సిల్స్ నాగ స్రవంతి, జ్యోతి విశ్వకర్మ న్యాయవాది మెండు రాజమల్లు ఉపాధ్యాయులు, కానిస్టేబుల్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

# కిరణ్ కుమార్ గండికోట ఔదార్యం..



## ఫుట్ పాత్ పై జీవనం సాగిస్తున్న పేదలకు దుప్పట్లు, స్వెటర్లు పంపిణీ

**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) –** కొత్తగూడెం పట్టణంలో అనాథలకు కిరణ్ మెగా ఈవెంట్స్ ఆర్గనైజర్ గండికోట కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో 150 దుప్పట్లు, 50 స్వెటర్లు ఉచితంగా పంపిణీ చేశారు. బస్టాండ్, రైల్వేస్టేషన్ తో పాటు ఫుట్ పాత్ లపై జీవనం సాగిస్తున్న పేదలకు దుప్పట్లు అందించారు. చలికాలాన్ని దృష్టిలో పెట్టుకొని నిర్భాగ్య పేదలకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో వీటిని అందించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చదలవాడ సూరి, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లు తదితరులు పాల్గొన్నారు.



# 35 వార్డులో తీరిన దళిత, గిరిజన, బడుగువర్గాల పేద ప్రజల నీటి సమస్య





## కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి

**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) –** మున్సిపాలిటీ పరిధిలోని 35 వార్డ్‌లో పేద ప్రజల ప్రాంతంలో ఉన్న దీర్ఘకాలిక నీటి సమస్యను మినీ వాటర్ స్కీమ్ ద్వారా వాళ్ళ కలలను ఆ వార్డు కౌన్సిలర్ రుక్మాంగధర్ బండారి నేరవేర్చారు. శనివారం నీటిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి మరియు మహిళా సంఘం నాయకులు రూప బండారి సమైక్య అధ్యక్షురాలు మునిగ సుజాత వార్డు రిసోర్స్‌పర్సన్ రాజ్యలక్ష్మి, అరిపినేని లక్ష్మి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు రజినీకాంత్ బండారి, పంది రాజు, జానీ, కాళీపటేల్, తిరుపతి, మోహన్, శ్రీను, నరసింహ, వేణు, రవి, వార్డు పెద్దలు పాల్గొన్నారు.

# సింగరేణి సమస్త సమాచారం మీ చేతుల్లోనే !

## సింగరేణి సోషల్ మీడియా మాధ్యమాల క్యూ-ఆర్ కోడ్‌లు

**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) –** సింగరేణికి సంబంధించిన ప్రగతి, సంక్షేమం తదితర సమాచారం ఎప్పటికప్పుడు కార్మికులకు, ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు సింగరేణి ప్రజా సంబంధాల శాఖ వినియోగిస్తున్న అన్ని సోషల్ మీడియా మాధ్యమాల క్యూఆర్ కోడులను సింగరేణి ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ శనివారం సింగరేణి భవన్‌లో ఆవిష్కరించారు. ఈ క్యూఆర్ కోడ్లను స్కాన్ చేయడం ద్వారా సింగరేణి ప్రజా సంబంధాల విభాగం నిర్వహిస్తున్న సోషల్ మీడియా వేదికలైన ఇన్‌స్టాగ్రామ్, ఫేస్ బుక్, యూట్యూబ్, ఎక్స్ (గతంలో ట్విట్టర్), లింక్డ్ఇన్‌లలో సింగరేణి సమాచారాన్ని ఎప్పటి కప్పుడు తెలుసుకోవచ్చని అన్నారు. రాష్ట్రాభివృద్ధికి బొగ్గు, విద్యుత్ ద్వారా సేవలందిస్తున్న సింగరేణి తన ఉద్యోగుల సంక్షేమం, కొత్త ఉద్యోగాల కల్పన, సామాజిక బాధ్యత కార్యక్రమాలు, నిరుద్యోగులకి ఉపాధి అవకాశ శిక్షణలు, పర్యావరణహిత చర్యలు వంటి అనేక కార్యక్రమాలు చేపడుతోందని ముఖ్యంగా రక్షణ, నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారిస్తుందన్నారు. ఈ విషయాలను ప్రతీ ఒక్కరికి



పారదర్శకంగా వివరించాలన్న ఉద్దేశంతో సింగరేణి సామాజిక మాధ్యమాలకు మరింత ప్రచారం మరియు వినియోగం కల్పించడానికి క్యూఆర్ కోడ్ లు రూపొందించి విడుదల చేస్తున్నామన్నారు. వీటిని గనుల్లో, కార్యాలయాల్లో, వివిధ శాఖల్లో ఉంచుతామని కార్మికులు, స్థానికులు వీటిని స్కాన్ చేసి సింగరేణి సోషల్ మీడియా ప్లాట్ ఫామ్‌లను అనుసరించాలని తద్వారా సింగరేణి గురించి తాజా సమాచారాన్ని పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పి అండ్ పి పర్సనల్ జి.వేంకటేశ్వరరెడ్డి, చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ జి.ఎం (సి.డి.ఎన్) ఎస్.డి.సుభానీ పాల్గొన్నారు.

# ఏఐటీయుసి పై తప్పుడు విమర్శలు చేస్తున్న హెచ్ఎంఎస్ విధానాలు ఖండించండి

## కె. సారయ్య , యండి నజీర్ అహ్మద్



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) –** ఏఐటియుసి పై హెచ్ఎంఎస్ యునియన్ రియాజ్ అహ్మద్ చేస్తున్న తప్పుడు విమర్శలను మానుకోవాలని లేనిపక్షంలో కార్మికులు తగిన బుద్ధి చెబుతారని ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కే. సారయ్య ,బ్రాంచి కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పది సంవత్సరాలుగా కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్న వాటిని పరిష్కరించడం కొసం గుర్తింపు సంఘంగా ఇటీవల నవంబర్ 28తేదిన డైరెక్టర్ల స్థాయిలో నిర్మణాతక సమావేశం నిర్వహించారనీ ఇందులోఎఐటియుసి గా కార్మికుల సమస్యలపై ఏకాభిప్రయం కుదిరిందన్నారు. ప్రధాన అంశాలపై శాశ్వత ఓప్పందం జరిగిందనీ, వీటిని జీర్ణించుకోలేక రియాజ్ అహ్మద్ తప్పుడు వాఖ్యలు చెస్తున్నాడని పది సంవత్సరాల నుంచి ఒక్క సమావేశం జరగని రోజుల్లో నోరుమూసుకొని కూర్చొని నేడు నీతులు వల్లిస్తున్నాడనీ విమర్శించారు. సొంత కార్యకర్తలను కాపాడుకొలేని వాడు ఎఐటియుసి ఓప్పందాలపై తప్పుడు విమర్శలు చేయడం దయ్యాలు వేదాలు వల్లిచ్చినట్లు వుంది అని వారు అన్నారు. ఏఐటియుసి ఆద్వర్యంలో జరిగిన నిర్మాణాత సమావేశంలో మైనింగ్ స్టాఫ్ సూపర్ వైజర్స్ కు టేన్నికల్ సూపరవైజర్స్ కు సూటబుల్ జాబ్ అగ్రిమెంట్ సుమారు 80 మంది జేఎంటిలు సర్విస్ నుండి టర్మినేషన్ అయిన వారికి తిరిగి జేఎంటిలు గా ఉద్యోగం చేర్చుకొవాలని అగ్రిమెంట్ చేయడం జరిగిందన్నారు. ఇలాంటి మహత్తర అగ్రిమెంట్ ను చేస్తే అగ్రిమెంట్ లను కించపరిచే విధంగా రియాజ్ అహ్మద్ వ్యవహరించడం దుర్మార్గం అని దుయ్యబట్టారు. 80 మంది జేఎంటిలు ఉద్యోగాలు కోల్పోయి కుటుంబాలు అనేక ఇబ్బందులు పడుతున్న సందర్భాలను గ్రహించిన ఎఐటియుసి నేడు తిరిగి వారికి ఉద్యోగాలు ఇప్పించి వారి కుటుంబాలలో వెలుగులు నింపిందని వారు అన్నారు. పది సంవత్సరాల నుండి నిర్మాణాతక సమావేశాలు లేకపోవడంతో అనేక సమస్యలు మరుగున పడ్డాయని వాటిని అన్నింటినీ ఎఐటియుసి గా యాజమాన్యంతొ జరిగే కార్పొరేట్ నిర్మాణాత సమావేశంలో సాధించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఇంకా కొన్ని అంశాలపై డిసెంబర్ నెలలో ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ తో జరిగే సమావేశంలో అగ్రిమెంట్ లను చేయడం జరుగుతుందనీ తెలిపారు. ఎఐటియుసి పై తప్పుడు విమర్శలు చేస్తున్న హెచ్ఎంఎస్ రియాజ్ అహ్మద్ విధానాలను ఎండగట్టాలని ఖండించాలని వారు కార్మికులకు పిలుపు ఇచ్చారు.

# సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి - టియుసిఐ





**ఇల్లందు టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్) –** సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతు శనివారం సింగరేణి డిపార్ట్మెంట్ అధికారులకు వినతిపత్రం టియుసిఐ ప్రతినిధి బృందం అందజేశారు.ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) అనుబంధ సంస్థ ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా శనివారం, జెకె సివిల్ ఈ ఈ, వెంకటేశ్వర్లకు, స్టోర్, ఇంజనీర్ నాగేశ్వరరావుకు, జిఎం ఆఫీస్ ఇన్చార్జి ఎస్ఓటోజియం డి.రామస్వామి లకు కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కార్మికుల సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.సంగం రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి పాల్గొని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో నడుస్తున్న సింగరేణి లో కాంట్రాక్టు కార్మికుల శ్రమ దోపిడిని అరికట్టాలని వారికి కనీస వేతనాలు చట్టబద్ధ హక్కులు అమలు చేయాలని అనేక ఆందోళనలు చేసినప్పటికీ సింగరేణి యాజమాన్యం పట్టించుకోవడంలేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిసెంబర్లో జరిగే అసెంబ్లీ సమావేశాలలో కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని కాంట్రాక్టు కార్మికులకు చట్టబద్ధమైన లీవులు పండగ జాతీయ పండుగ, మస్టర్తో కూడిన సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు సింగరేణిలో పెనాల్టీలను రద్దు చేయించాలన్నారు. సింగరేణిలో తొలితరం కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలకు నోచుకుని కోల్, ట్రాన్స్పోర్ట్, వేబ్రిడ్జి లోడింగ్ అన్లోడింగ్, నర్సరీ, శాండ్ బంకర్, తదితర డిపార్ట్మెంట్ కార్మికులను, కాంట్రాక్టు కార్మికులుగా గుర్తించి కనీస వేతనాలు పిఎఫ్ ఈఎస్ఐ తదితర చట్టబద్ధహక్కులు అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలోటియుసిఐ ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, పి ఎస్ సి డబ్ల్యాయు ఇల్లందు బ్రాంచ్ కమిటీ నాయకులు, భూక్య రాజేష్, ఉట్ల రాజేష్, శ్రీను, రాజేశ్వరి, విజయ, సైదా మహేష్, సీతారాములు, చారి, మల్లిక, ప్రణయ్, మంజు, ఫాతిమా, సుభద్ర, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియామక పత్రాన్ని స్వీకరించిన వాసం రాణి శ్రీనివాస్..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మండల పరిధిలోని పట్వారి గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వాసం శ్రీను సతీమణి వాసం రాణి నీ నియమించినట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. కాగా ప్రభుత్వం జారీ చేసిన నియామక పత్రాన్ని శనివారం మార్కెట్ కమిటీ కార్యదర్శులు కే రాము, కిరణ్ ల ద్వారా నియామక పత్రాన్ని



స్వీకరించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు, స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ కు, పార్టీ పెద్దలకు శ్రేయోభిలాషులకు, చైర్ పర్సన్ వాసం రాణి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సిబ్బంది గవర నాగేశ్వరరావు, భద్రం, పాల్గొన్నారు.

# దివ్యాంగునికి కృత్రిమ కాలు అందజేత

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలోని నాగారం గ్రామానికి చెందిన ఈసం మహేందర్ గత సంవత్సరం ప్రమాదవశాత్తు ఎడ్ల బండి కాలుపై నుండి పోవడంతో కాలు విరిగిపోయి ఇన్ఫెక్షన్కు గురై కాలును తొలగించారు. అతని పరిస్థితిని గమనించి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు తోలం శ్రీనివాస్ అతనికి కృత్రిమ కాలును అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా బాధితుడు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# వాసవి క్లబ్ సేవలు ప్రశంసనీయం

## వాసవీ క్లబ్ ఇంటర్ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ కుమార్

**మణుగూరు సూర్య (మేజర్ న్యూస్)–** రీజినల్ పరిధిలో అందిస్తున్న వాసవి క్లబ్ సేవలు ప్రశంసనీయమని వాసవీ క్లబ్ ఇంటర్ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ ఎల్ వి కుమార్ అన్నారు. శనివారం వేణు ఫంక్షన్ హాల్ లో కడవెండి విశ్వనాథ గుప్తా , పద్మజా అవార్డ్స్



ప్రాంతీయ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన డాక్టర్ అన్నం శ్రీనివాస రావు, పర్యావరణ మిత్ర, సామాజిక వేత్త కడవెండి వేణుగోపాల్, సదస్సు పరిశీలకులు పెండ్యాల రోజా లక్ష్మి, దోసపాటి నాగేశ్వర రావులతో కలిసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో వాసవి క్లబ్ అందుతున్న సేవలను వివరిస్తూ పేద ప్రజలకు సేవాభావంతో అనేక సేవా కార్యక్రమంలో పాల్గొంటూ ముందుంటున్న వాసవి క్లబ్ ప్రతినిధులను అభినందించారు. వారికి సలహాలు, సూచనలు ఇస్తూ క్లబ్బులను ముందంజలో ఉండేలా చేస్తున్న వాసవి క్లబ్ రీజనల్ చైర్మన్ కడవెండి విశ్వనాథ గుప్త ను అభినందించారు. ఈ సందర్భంగా మణుగూరు, సారపాక, గ్రేటర్ వాసవి క్లబ్, వాసవి వనిత వైభవం ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలను గుర్తిస్తూ జ్ఞాపికలను అందజేసి సన్మానించారు. అదేవిధంగా ఆర్ సి విశ్వనాథ గుప్తా దంపతులను ఘనంగా సన్మానించారు. జిల్లా వైస్ గవర్నర్ దారా నరసింహారావు, ఐపిసిలు దారా మల్లికార్జున రావు, చారుగుండ్ల శ్రీనివాస్, కొప్పురపు వీరబాబు, బండారు నరసింహారావు, వనమా రామకృష్ణ, జోన్ చైర్మన్ చిట్టూరి శేషు కుమార్, చిత్తలూరి రమేష్ బాబు, రేపాక రాజ మనోహర్, వాసవి క్లబ్, వనితా వైభవం ప్రతినిధులు కేసా రాజేంద్ర ప్రసాద్, బొగ్గవరపు అంజలి, పచ్చిపులుసు మనోజ్ కుమార్, నాగసాయి శ్రీనివాస మూర్తి, బండారు క్రిష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మికులకు రూ 12వేలు తక్షణమే అమలు చేయాలి






## అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రదర్శన,ధర్నా

**ములకలపల్లి,సూర్య(మేజర్ న్యూస్)–** ప్రభుత్వం ప్రకటించింన ఆరు గ్యారంటీలలో వ్యవసాయ కార్మికులకు జీవన భృతి కి సంవత్సరానికి రూ 12 వేలు ఇవ్వాలని అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేసింది. దీనిలో భాగంగా మాస్ లైన్ పార్టీ కార్యాలయం నుండి ములకలపల్లి మెయిన్ సెంటర్ గుండా తహాశీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి తహాశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహచి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహాశీల్దార్ పుల్లారావు కు అందజేసారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అఖిల భారత ప్రగతి శీల రైతు సంఘం జిల్లా కార్యదర్శి కల్లూరి కిషోర్, అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పోతుగంటి లక్ష్మణ్, ములకలపల్లి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి కోర్సా రామకృష్ణ మాట్లాడారు. గత సంవత్సరం జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలలో ప్రతి వ్యవసాయ కార్మికుల సంవత్సరానుకి రూ 12వేలు ఇస్తామని చెప్పారని, ప్రభుత్వం ఎర్పాటు చేసి సంవత్సరం కావస్తున్న ఇంత వరకు వ్యవసాయ కార్మికులకు ఎటువంటి సహాయం అందించలేదన్నారు. అదేవిధంగా 45 లక్షల కోట్ల కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో గాని, 2.91లక్షల కోట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్‌లో గాని నోరులేని వ్యవసాయ కేటాయింపులు లేవని,వ్యవసాయ ఉత్పత్తులకు కూలీల శ్రమనే మూలమైనప్పటికీ, పాలకులు వీరి జీవితాలను నిర్లక్ష్యానికి గురి చేస్తున్నారని, పాలకులు వారి రాజకీయ పార్టీలు తెస్తున్న సంక్షేమ పథకాలు గౌరవప్రదం లేని పథాకాలు మన వ్యవసాయ కూలీలను బిక్షగాలుగా చేస్తున్న పథాకాలుగా ఉన్నాయన్నారు. వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారానికి అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో డిసెంబర్ 2 న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలలో వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని సమస్యల పరిష్కారానికి సహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి శాస్త్రబోయిన వెంకటేశ్వరరావు, ఎర్రగొర్ల రామారావు, నకిరకంటి నాగేశ్వరరావు, పద్దం లక్ష్మణరావు, నూపా సరోజని, మిడియం నరేష్, కారం యర్రయ్య, కీసరి బాబురావు, పాయం రాజులు, మడివి సునీల్ పాల్గొన్నారు.

# కార్యకర్తలు పార్టీ కోసం కష్టపడితే పదవులు అవే వస్తాయి


## అర్హత గల ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందుతాయి

## కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం



**పినపాక సూర్య (మేజర్ న్యూస్) –** కాంగ్రెస్ ప్రభుత్వం ధనిక,పేద అనే భేదం చూడని పార్టీ అని,పార్టీ కోసం కష్టపడే కార్యకర్తను చూస్తుందని పినపాక మండల కాంగ్రెస్ అధ్యక్షులు రామనాథం అన్నారు. శనివారం ఆయన కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ హైదరాబాద్ గాంధీ భవన్ లో రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ రాష్ట్ర అధ్యక్షుడు రాచమల్ల సిద్దేశ్వర్ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంకు జిల్లా డిసిసి అధ్యక్షులు పోడెం వీరయ్య,పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశానుసారం పినపాక మండలం నుండి హాజరై మాట్లాడామని తెలిపారు. ఎంతోకాలంగా పార్టీని నమ్ముకొని నిరుపేద కుటుంబం నుండి వచ్చిన తనను పార్టీకి మండల అధ్యక్షుడిగా చేసిందని, అది ఒక కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని తెలిపారు. గత ప్రభుత్వం డబ్బు ఉన్నవారికి, అగ్ర కులాల వారికి పెద్ద పీట వేస్తుండే అని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీ కోసం కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తలకి పదవులు దక్కేలా చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో డబ్బులు ఉంటే పనులు, పదవులు రావు అని కష్టపడాలి అని తెలిపారు. సంక్షేమ పథకాలలో లబ్ధి పొందడం కోసం ఎవరూ కూడా నాకు ఎమ్మెల్యే, మంత్రి తెలుసు డబ్బులు ఇస్తే పదవి ఇప్పిస్తా అంటే ఎవరు నమ్మొద్దు అని అర్హత గల ప్రతి పేదవాడికి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందుతాయి అన్నారు. కార్యకర్తలు పార్టీ కోసం కష్టపడాలని పదవులు అవే వస్తాయని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్ల పెంపు పై మరియు స్థానిక సంస్థల బలోపేతంపై అదే విధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలోపేతంపై ఆయన మాట్లాడారు. వరిసాగు విస్తీర్ణంలో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలిచిందన్నారు. రైతులు తమ ధాన్యాన్నిఅమ్ముకునేందుకు గతంలో ఎన్నో ఇబ్బందులు పడే వారిని కానీ ఈ సారి గతం కంటే ఎక్కువ కొనుగోలు కేంద్రాలను ఈ సారి కాంగ్రెస్ సర్కారు ఏర్పాటు చేసిందన్నారు.రైతులు ధాన్యం అమ్మి నెలల కొద్దీ ఎదురు చూడకుండా డబ్బులు వేగంగా చెల్లించి రికార్డు సృష్టించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా రైతులకు ఒకే సారి రూ. 2 లక్షల వరకు పంట రుణాలు మాఫీ చేసిందన్నారు. ఈ ఏడాదిలో రైతులకు ఇచ్చే ఉచిత విద్యుత్తు కోసం ప్రభుత్వం రూ. 10,444 కోట్లు సబ్సిడీగా చెల్లించిందన్నారు. అలాగే మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం, రూ 500 లకే గ్యాస్ సిలిండర్, డబల్ బెడ్ రూమ్ ఇల్లులు, గృహ జ్యోతి సైతం మంజూరు చేసినట్లు తెలిపారు. పార్టీలకతీతంగా సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రుల సారథ్యంలో భద్రాద్రి జిల్లాలో ప్రతి పేదవాడికి ఈ సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు.

# సెంటర్ రైల్వే బోర్డు మెంబర్ శ్రీనివాస్ రెడ్డికి ఘన సన్మానం



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) –** ప్రభుత్వం తరఫున సెంట్రల్ రైల్వే బోర్డ్ మెంబర్ గా నామినేటెడ్ పదవి పొందిన మున్సిపల్ కౌన్సిలర్ వై.శ్రీనివాసరెడ్డిని మున్సిపల్ కౌన్సిల్ పక్షాన రాజకీయాలకతీతంగా కౌన్సిలర్లు, అధికారులు ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. శనివారం కొత్తగూడెం మున్సిపాలిటీ పాలకపక్ష సమావేశం మున్సిపల్ సమావేశం మందిరంలో చైర్పర్సన్ కాపు సీత మహాలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ కౌన్సిల్ పక్షాన సాంప్రదాయం మర్యాదపూర్వకంగా సత్కరించిన కౌన్సిలర్లకు, మున్సిపల్ అధికారులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ శేషాంజనస్వామి, మున్సిపల్ డిఈ రవి, మునిసిపల్ మేనేజర్ ప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్, కౌన్సిలర్లు బాలిశెట్టి సత్యభామ, మునిగడప పద్మజ, బండి నరసింహా రావు, తలుగు అనిల్, తంగేళ్ల లక్ష్మణ్, అంబులవేణు గోపాల్, మండలి ఆమని, కనుకుంట్ల పార్వతి, శానిటరీ ఇన్స్పెక్టర్స్ వీరభద్రాచారి, అశోక్ చౌహాన్, పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో డేటా ఎంట్రీ లోపం వల్ల అందని ఉచిత కరెంటు : జూపల్లి కిరణ్



అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్) – మండలంలో విద్యుత్‌అధికారుల అత్యుత్సాహం..ప్రభుత్వ పెద్దల మాటలు బేకాతరు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి, విద్యుత్ శాఖ మంత్రి, దళిత నేత మల్లు భట్టి విక్రమార్క ఒకటి చెబుతారు.. ఆయన మాటలు భేకాతరు చేస్తూ అధికారులు ఒకటి చేస్తున్నారు..ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా పేదలకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ అమలు చేస్తుంటే, 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగిస్తూ తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండి టెక్నికల్ ఇష్యూస్ వల్ల అమలు కాక రేషన్ కార్డు కలిగి 200 యూనిట్ల లోపు వస్తే బిల్లు కట్టవద్దు అని, అతి త్వరలోనే టెక్నికల్ ఇష్యూస్ అన్ని క్లియర్ చేస్తాం ఎడిట్ ఆప్షన్లతో పాటు ఎటువంటి సమస్యలు ఉన్న మార్పులు చేర్పులు చేసే అవకాశం చేస్తాం అప్పటివరకు విద్యుత్ అధికారులు ప్రజలను ఇబ్బంది పెట్టవద్దని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రి, విద్యుత్ శాఖ మంత్రి క్లియర్‌గా చెప్పారు కానీ ఇక్కడ విద్యుత్ అధికారులు మాత్రం ప్రభుత్వానికి ప్రభుత్వ పెద్ద నాయకులకు చెడ్డ పేరు వస్తే మాకేంటి వాళ్ళ మాటలు మేము పట్టించుకోమని మీరు బిల్లు కట్టాల్సిందేనని ప్రజల్ని ఇబ్బంది పెడుతూ కనెక్షన్ కట్ చేస్తున్నారు.. సరే ఇలా 200 యూనిట్ల లోపు అర్హత ఉండి రేషన్ కార్డు ఉండి బిల్లు వచ్చిన కట్టాల్సిందేనని ప్రభుత్వం దగ్గర నుంచి ఏమన్నా ఆదేశాలు ఉన్నాయా అని అడిగితే మాత్రం ఎలాంటి సమాధానం చెప్పరు మరి రాష్ట్ర ప్రభుత్వం బహిరంగంగా ప్రజలకు చెప్పున్నటువంటి మాటలు అన్ని ఉత్తి మాటలేనా..? రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులుఈ సమస్య మీద ఒక క్లారిటీ నియోజకవర్గ ప్రజలకు ఇవ్వాల్సినటువంటి అవసరం ఉందని, ప్రభుత్వ పెద్దల మాటలు బేకాతరు చేస్తూ అత్యుత్సాహం ప్రదర్శిస్తున్న కొందరు విద్యుత్ అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సినటువంటి ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.

## దొండపాటి యువసేన ఆధ్వర్యంలో వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు

### ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణి



జూలూరుపాడు, సూర్య (మేజర్‌న్యూస్) – ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి జన్మదిన వేడుకను దొండపాటి శ్రీనివాసరావు (వాసు) యువసేన ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. వెంకటరెడ్డి పుట్టినరోజు సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పండ్లను పంపిణీ చేసారు. మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ తూ,ప్రజా సేవలో ఉన్నత పదవులు పొందాలని,ఇలాంటి పుట్టినరోజు లను మరెన్నో జరుపుకోవాలని ఆయన అభిమానులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దొండపాటి యువసేన నాయకులు మాదుగుల నాగరాజు, కల్లోజి దినేష్, ఎస్.కె.యాకూబ్‌పాషా, వంశీ, సంతోష్, రవితేజ, రాజ్‌కుమార్, సంపత్, ఉదయ్‌కిరణ్, భూక్య అజయ్, భూక్య చంటి, వాంకుడోత్ నవీన్, బానోత్ వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాలను పంచాయితీలు ఏర్పాటు చేయాలి

### అఖిలపక్ష సమావేశంలో ఎమ్మెల్యే పాయం



మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్) – మణుగూరు మున్సిపాలిటీలోని కొన్ని గ్రామీణ ప్రాంతాలను మున్సిపాలిటీ నుండి తొలగించాలని, పంచాయితీలుగా ఏర్పాటు చేయాలని పినపాక నియోజకవర్గ ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం ఎమ్మెల్యే పాయం అధ్యక్షతన మణుగూరు మండలంలో అన్ని పార్టీల నాయకులతో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలు మున్సిపాలిటీలో ఉండడం వలన కనీసం 100 రోజుల పనికి కూడా పోలేని పరిస్థితులు ఉన్నాయని దీనితో పాటు వీటిని పంచాయతీలుగా మార్చితే సమితీసింగరం పంచాయితీ లోని కొంత భాగాన్ని మున్సిపాలిటీలో కలపాలని అఖిలపక్షం తరుపున అన్ని పార్టీలు ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ నుండి అయోధ్యరెడ్డి పుల్లారెడ్డి, సుధాకర్ ,టీడీపీ నుండి వాసిరెడ్డి చలపతిరావు, మల్లిడి లోకేష్, వట్టం నారాయణ దొర, బీజేపీ నుండి బిక్షపతి, టౌన్ ప్రెసిడెంట్ రమేష్, సిపిఎం నుండి నెల్లూరు నాగేశ్వర్ రావు, ఉప్పుతల నరసింహారావు, సీపీఐ ఎంఎల్ మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ నుండి పిరినాకి నవీన్, కటబోయిన నాగేశ్వరావు, టౌన్ ప్రెసిడెంట్ శివ, సైదులు, అన్ని పార్టీల సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ముద్దులగూడెంలో ఘనంగా రైతు పండగ వేడుకలు..

### పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి..





దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి యనుముల రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు రైతు సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి ఎన్నికల వాగ్దానంలో భాగంగా రైతుల శ్రేయస్సుకై రైతులకు రూ 2 లక్షల రుణమాఫీ, సన్న రకం వరి ధాన్యానికి బోనస్ గా రూ 500 లు జమ చేయడం వంటి మహోన్నతమైన కార్యక్రమాలు చేపట్టిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపే దిశగా మండల పరిధిలోని ముద్దులగూడెం గ్రామంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా రైతు పండగ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల తరఫున భారీ కేకును కట్ చేసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరావు, స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రమంలోనే ముఖ్యఅతిథిగా పాల్గొన్న వాసం రాణి శ్రీనివాస్‌లకు గ్రామ రైతులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సేవ రత్న అవార్డు గ్రహీత, ఉద్యమకారుడు ముల్లపూడి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొడ్డా భాస్కరరావు, కొరస రవి, గిరిజన సహకార సంస్థ అధ్యక్షులు మడకం రాజేష్, కందుకూరి వెంకటేశ్వరరావు, వాడపల్లి నవమణి, గణప రాము, మోరంపూడి వెంకటేశ్వరరావు, దొడ్డా నరేష్, బొంతు రాజశేఖర్, నిమ్మగడ్డ త్రినాథ్, చలగండ్ల చెన్నకేశవరావు, దొడ్డా సత్యనారాయణ, బాల రామారావు, బాల శేషుబాబు, దొండపాటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## చోరీల కన్నా సైబర్ మోసాల ద్వారా పోయే నగదు ఎక్కువైంది

### బ్యాంకు, పోలీసు అధికారుల సమన్వయంతోసైబర్ నేరాల నియంత్రణ.

### మణుగూరు డి.ఎస్.పి రవీందర్ రెడ్డి



పినపాక,సూర్య(మేజర్‌న్యూస్)– బ్యాంకు సిబ్బంది, పోలీస్ అధికారులతో సమన్వయంతో పనిచేస్తే సైబర్ నేరాలను నియంత్రించవచ్చుని మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి అన్నారు. పినపాక మండల పరిధిలోని ఈ. బయ్యారం పోలీస్ స్టేషన్ లో మండల వ్యాప్తంగా వివిధ బ్యాంకుల్లో పని చేస్తున్న బ్యాంకు మేనేజర్లతో బ్యాంకుల వద్ద భద్రతా ప్రమాణాలు, సిసి కెమెరాల ఏర్పాటు, ఆర్థిక, సైబర్ నేరాలు, తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ చోరీల కన్నా సైబర్ మోసాల ద్వారా ప్రజలు ఎక్కువ మొత్తంలో నగదు పోగొట్టుకుంటున్నారన్నారు. రాబోయే రోజుల్లో ఈ సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని, ఈ నేరాలను తగ్గుముఖం పట్టేలా, నగదు పోగొట్టుకున్న బాధితులకు న్యాయం చేసే దిశగా బ్యాంకు అధికారులు, పోలీసులు సమన్వయంతో తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా నిరక్షరాసులు, గిరిజనులు మండలంలో ఎక్కువగా ఉన్నందున వారు రోజువారీ కష్టబడి సంపాదించిన సొత్తు అవగాహన లోపంతో పోగొట్టుకొంటున్నారని తెలిపారు. మోసగాళ్లు కొత్త కొత్త తరహాల్లో మోసాలకు పాల్పడుతూ, ప్రజల నుండి డబ్బులను దోచేస్తున్నారని, వాటిని నియంత్రించేందుకు బ్యాంకు అధికారులు కూడా సకాలంలో స్పందించి, తమ వంతు సహకారాలను పోలీసు అధికారులకు అందించాలని కోరారు. పోలీసు అధికారులు కూడా దర్యాప్తులో భాగంగానే బ్యాంకుల నుండి సమాచారాన్ని కోరుతున్నారన్న విషయాన్ని అధికారులు గ్రహించాలన్నారు. సమాచారాన్ని సకాలంలో ఇవ్వకుంటే మోసానికి పాల్పడిన వ్యక్తి తప్పించుకొనే అవకాశంతోపాటు నిందితుడి బ్యాంకు అకౌంటులో జమ అయిన నగదును ఇతర ఖాతాల్లోకి మళ్లించే అవకాశం ఉంటుందని తెలిపారు. తద్వారా నగదు తిరిగి పొందే అవకాశాలు తక్కువని ఆయన చెప్పారు. ఎక్కువ మొత్తంలో నగదు లావాదేవీలు జరిపే అనుమానాస్పద బ్యాంకు అకౌంట్లపై నిఘా పెట్టాలని సూచించారు. ఫేక్ లోన్‌యాప్‌ల ద్వారా, సామాజిక మాధ్యమాలలో లింక్‌లను పంపి ఇన్వెస్ట్‌మెంట్ చేయాలని నమ్మించడం, డిజిటల్ అరెస్టు, ఫెడెక్స్, బ్లూ డాట్ కొరియర్స్, క్రెడిట్ కార్డు, ఒటిపి మోసాలు వంటి వాటి గురించి బ్యాంకు అధికారులు కూడా క్షేత్ర స్థాయిలో ప్రజలను అప్రమత్తం చేయాలని కోరారు.బ్యాంకులు, ఏటిఎంల వద్ద పాటించాల్సిన భద్రతా ప్రమాణాలు బ్యాంకుల వద్ద భద్రతా ప్రమాణాలు తూచ తప్పకుండా పాటించాలని, ఏటిఎం కేంద్రాల వద్ద కచ్చితంగా గార్డును నియమించాలని సూచించారు . ఎవరైనా ఆన్‌లైన్ మోసాల బారిన పడి బ్యాంకులకు వస్తే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ- 1930, వెబ్‌సైట్ గురించి అవగాహన కల్పించి, ఫిర్యాదు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రాజ్ కుమార్, బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఆదివాసి బిడ్డ

### దాతల సహకారంతో బాధితులకి కృత్రిమ కాలు ఏర్పాటుచేసిన తోలేం శ్రీను



**పినపాక సూర్య (మేజర్ న్యూస్)–** పినపాక మండలం కు చెందిన ఆదివాసి బిడ్డ తోలేం శ్రీను పలువురు బాధితులకు అండగా నిలుస్తున్నారు. దాతల సహాయంతో బాధితులకు అండగా నిలుస్తూ వారి పాలిట దేవుడుగా మారాడు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలం నాగారం గ్రామానికి చెందిన ఈసం మహేందర్ కు గత సంవత్సరం క్రితం ఎద్దుల బండి నుండి క్రిందపడి కాలు విరిగి ఇన్ఫెక్షన్ అయి కాలు తొలగించడమైనది. ఈ విషయం తెలుసుకున్న శ్రీను బాధితున్ని విజయవాడలోనే ఇవాల్వేషన్ కృత్రిమ కాళ్ల చేతులు సెంటర్ కు తీసుకొని వెళ్లి కాలు మెజర్మెంట్ ఇవ్వగా నవంబర్ 30 న కృత్యమకాలు అమర్చడం జరిగినది. విజయవాడకు చెందిన దాత శ్రీనివాసరావు తో మాట్లాడి కృత్రిమ కాలు ఇప్పించడం జరిగినదని శ్రీను తెలియజేశారు. గతంలో శ్రీను అనేకమందికి దాతల సహకారంతో కృత్రిమ కాలు, చేతులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయనకు మహేందర్, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రైతు నేస్తం పేరిట ఆన్లైన్ సేవలు

### మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు



**పినపాక, సూర్య (మేజర్‌న్యూస్)–** వ్యవసాయ రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులు, ఆవిష్కరణలు క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడంతోపాటు విస్తరణ సేవలు విస్తృతం చేసేందుకు రైతునేస్తం పేరిట రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ సదుపాయం అందుబాటులోకి వచ్చిందని మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం మండల కేంద్రంలో గల రైతు వేదికలో సచివాయంలో ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారని, ఆ వీడియో కాన్ఫరెన్స్ ను రైతులతో కలిసి వీక్షించినట్లు గా తెలిపారు. వ్యవసాయం రంగంలో విస్తరణ కార్యకలాపాలు బలోపేతం చేయడం ద్వారా రైతులకు నూతన సాంకేతికత పరిజ్ఞానంపై విస్తృత అవగాహన కల్పించి పంటల ఉత్పత్తి పెంచాలన్నది వ్యవసాయ శాఖ లక్ష్యం అని ఏవో తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## మేకల కవితకు నివాళులు అర్పించిన న్యూడెమోక్రసీ నాయకులు



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మేకల భద్రయ్య సతీమణి కవిత కు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు నివాళులు అర్పించి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం పాతర్లగడ్డ గ్రామంలో సిపిఐ ఎంఎల్ మండల నాయకులు ఏట్టి నరసింహారావు అధ్యక్షతన జరిగిన సంతాప సభలో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అవునూరి మధు మాట్లాడుతూ మేకల భద్రయ్య కుటుంబం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎన్నో పోరాటాలు నిర్వహించిన దాంట్లో ఆ కుటుంబం పాత్ర ఎంతో ఉందని, ఎన్ని పార్టీలు రంగులు జెండాలు మారిన ఆ కుటుంబం న్యూడెమోక్రసీ జెండా కిందనే కొనసాగుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి వీర బ్రహ్మచారి, న్యూడెమోక్రసీ మండల నాయకులు పొట్టిన్న, సమ్మయ్య, వినోద్, రాజు రమేష్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని హామీలతో ప్రజలను మోసం చేసింది







### సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య

### సిపిఎం పార్టీ మండల కన్వీనర్ గా పెద్దిన్ని వేణు ఏకగ్రీవ ఎన్నిక

**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో అమలు కానీ హామీలిచ్చి రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. శనివారం చంద్రుగొండ మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల మహాసభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య పాల్గొన్నారు. మహాసభకు ముందు వంకాయలపాటి శ్రీనివాసరావు, దాసరి సీతారాములు, సభ ప్రాంగణంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బన్నీ సత్యం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సిపిఎం పార్టీ అమరవీరులను స్మరించుకొని మహాసభ ప్రారంభించారు. ఈ సమావేశంలో అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. ఆరు గ్యారంటీల్లో కేవలం మహాలక్ష్మి పథకం తప్ప మిగతా పథకాలు అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని అన్నారు. రైతుల రుణమాఫీ ఇప్పటివరకు పూర్తి స్థాయిలో అమలు కాలేదని. అలాగే రైతులకు ఇస్తానన్న రైతు భరోసా రూ 15వేలు , వ్యవసాయ కూలీలకు ఇస్తానన్న రూ 12 వేలు మహిళలకు ఇస్తానన్న రూ 2500లు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ సభ్యులుగా ఐలూరి రామిరెడ్డి, నాగుల్ మీర, మిరియాల మోహన్ రావు, వెంకటాచారి, గాలి రామారావు, భద్రరావు, విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, ఎన్నికయ్యారు.

# పాఠశాలల బంద్ విజయవంతం






**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతను పెంచాలని అలాగే వారికి పరిశుభ్రమైన పౌష్టికాహారం అందించాలని ఐక్య వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం అయింది. బంద్ ను ఉద్దేశించి పిడిఎస్యు, యుఎస్ఎఫ్ఐ, ఏఐఎస్బి, బి భరత్, బి అరుణ్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు బయ్య అభిమన్యు పిడిఎస్యు జిల్లా కమిటీ సభ్యులు గణేష్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యాసంస్థలలో చదువుకునే విద్యార్థులకు అందించే ఆహారం కలుషితం అయిన కారణంగా వరుస ఫుడ్ పాయిజన్ లు అయ్యి అనేక మంది విద్యార్థులు మరణానికి గురవుతున్నారన్నారు. రాష్ట్రంలోని నారాయణపేట, కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో విద్యార్థులు కలుషిత ఆహారం తిని శైలజ అనే విద్యార్థిని మృతి చెందడం జరిగిందని ఈ వరుస ఘటనలను నిరసిస్తూ , ఈ ఘటనకు కారణమైన అధికారులను సస్పెండ్ చేసి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మధ్యాహ్న భోజన పథకానికి పెరిగిన ధరలకు అనుగుణంగా చార్జీలు పెంచాలని, విద్యార్థుల మృతికి కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని, వంట చేసే కార్మికులకు సకాలంలో జీతాలు ఇవ్వాలని ఐక్య వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అరుణ్ ,సాయి, కే సంతోష్, శేఖర్, భరత్, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ఉదయ్, సురేష్, నవీన్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల బంద్ విజయవంతం



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన విద్యాసంస్థల బంద్ శనివారం విజయవంతం అయింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మండల సహాయ కార్యదర్శి ఎస్ కె నాసిర్, పిడిఎస్యు మండల కార్యదర్శి గుగులోత్ భాస్కర్ మాట్లాడుతూ విద్యాశాఖను ముఖ్యమంత్రి దగ్గర పెట్టుకొని విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం సరికాదన్నారు. విద్యార్థుల ప్రాణాలు పోతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విద్యా కమిషన్ జాడ కనబడుటలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంవత్సర కాలంగా విద్యావ్యవస్థపై సమీక్షా లేదని గురుకుల, సంక్షేమ హాస్టల్లు, జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత లేని కారణంగా రాష్ట్ర వ్యాపితంగా విద్యార్థులు ఫుడ్ ఫయిజాన్ తో అస్వస్థకు గురవుతున్నారని, వరుస ఘటనలపై ముఖ్యమంత్రి బాధ్యత వహించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ వామపక్ష విద్యార్థి సంఘాలు(ఏఐఎస్ఎఫ్), పిడిఎస్యు నవంబర్ 30న ప్రభుత్వ పాఠశాలల బంద్ ఇచ్చిన పిలుపులో భాగంగా గుండాల మండలంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు బంద్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు గడ్డం పవన్, పిడిఎస్యు నాయకులు హేమంత్ పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలం మంజూరు చేయాలి

### నిర్మాణానికి రూ 10 లక్షలు ఇవ్వాలి




**గుండాల, సూర్య (మేజర్ న్యూస్) –** అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలం మంజూరు చేసి, నిర్మాణానికి రూ 10 లక్షలు ఇవ్వాలని సిపిఐ (ఎంఎల్ ) మాస్ లైన్ – ప్రజాపంథా అనుబంధ సంఘం అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయ కార్మక సంఘం (ఏఐ పీకే ఎం ఎస్) డిం,అండ్ చేసింది. దీనిలో భాగంగా శనివారం గుండాల తహసిల్దార్ కు వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం నాయకులూ మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులకు జీవనభృతి కింద సంవత్సరానికి రూ 12 వేలు అందజేయాలని, వృద్ధులకు వృద్ధాప్య పింఛన్లు అందజేయాలని డిమాండ్ చేసారు. అర్హులకు రేషన్ కార్డులు ఇవ్వాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మాచర్ల సత్యం, బోర్ర వెంకన్న, గుండాల మాజీ సర్పంచ్ కొమరం శాంతయ్య, పూణెం లక్ష్మయ్య, కోడూరి జగన్, తెల్లం రాజు తదితరులు పాల్గొన్నారు.